www.visalaandhra.com
స్థాపితం : 1952
విశాలాంధ్ర
VISALAANDHRA Regd No.VJ/042/2021-23
అక్షరాక్షరం అభ్యుదయం
శనివారం 16-12-2023 | సంపుటి : 72, సంచిక : 174 | Simultaneously published from Vijayawada, Hyderabad, Visakapatnam, Kurnool, Tirupathi, Karimnagar, Khammam | పేజీలు : 8, వెల: రూ.5.00 | విజయవాడ ప్రచురణ

నమస్తే అమలాపురం!

ఈరోజు (16-12-2023) ఉ॥ 10.35గం.లకు

లలిత జ్యువెలరీ వారి కొత్త షోరూం బ్రహ్మాండమైన ప్రారంభోత్సవం,

స్వాగతం.. సుస్వాగతం!

షోరూంను ప్రారంభించువారు

శ్రీ. పినిపె విశ్వరూప్ గారు,
రవాణా శాఖ మంత్రి, ఎమ్మెల్యే, అమలాపురం.

శ్రీమతి. చింతా అనురాధా గారు,
ఎంపీ, అమలాపురం.

శ్రీ. కుడిపూడి సూర్య నారాయణ రావు గారు,
ఎమ్మెల్సీ, అమలాపురం.

శ్రీమతి. రెడ్డి సత్య నాగేంద్ర మణి గారు,
మున్సిపల్ చైర్మన్, అమలాపురం.

శ్రీ. రుద్రరాజు వెంకట్ రాజు గారు,
మున్సిపల్ డిప్యూటీ చైర్మన్, అమలాపురం.

శ్రీ. టిక్కీ రెడ్డి వెంకటేశ్వర రావు గారు,
మున్సిపల్ డిప్యూటీ చైర్మన్, అమలాపురం.

శ్రీమతి. దొంగ నాగ సుధా రాణి గారు,
వార్డు కౌన్సిలర్, అమలాపురం.

శ్రీ. మెట్ల రమణబాబు గారు,
స్టేట్ ఎగ్జిక్యుటీవ్ కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ.

శ్రీ. ఐతాబత్తుల ఆనందరావు గారు,
తెలుగుదేశం పార్టీ, అమలాపురం ఇన్‌ఛార్జి.

శ్రీ. బోనం సత్య వరప్రసాద్ గారు,
అధ్యక్షుడు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్, అమలాపురం.

శ్రీ. కల్వకొలను తాతాజీ గారు,
అధ్యక్షులు, ది అసోసియేషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్.

Lalithaa®

52వ షోరూం!

అమలాపురం

ఏజీ రోడ్, సినిమా రోడ్.
ఫోన్: 89258 48134 / 35.

మనసులోని నామాట...!

నేను పేదరికంలో పెరిగానండి. ఏడేళ్ల వయసులో భోజనానికి కూడా ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నా. చదువుకునే స్థోమత కూడా లేనందువల్ల.. 12ఏళ్ల వయసులో నెల్లూరులో నగలు తయారు చేసే కేంద్రంలో పనిచేశా. ఇప్పటికీ సగటు వ్యక్తి కష్టాలను అర్థం చేసుకోగలను.

ఓ నగల వ్యాపారిగా కన్నా.. ఆత్మీయమైన కుటుంబ సభ్యుడిగా ఇలాంటి సంతోషకరమైన విషయాలను పంచుకోవడం ఆనందంగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో లలితా జ్యువెల్లరికి ప్రజలు ఇస్తున్న ఆధరణ అంతా ఇంత కాదు. అందుకు ప్రతిఫలంగా మీకు విలువైన సేవలందిస్తూ, మీ కష్టార్జితాన్ని ఆదా చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నా.

అమలాపురం ప్రజలతో నాకు మరింత అనుబంధం ఉంది. తెలుగుతనం ఉట్టిపడే ఈ ప్రాంతంలో మా కొత్త షోరూంను ప్రారంభించడం ఆనందంగా అనిపిస్తోంది.. ఇది మీ షోరూం అమలాపురం ప్రజలది. అమలాపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరిదీ..అందమైన బంగారు నగలు, వజ్రాభరణాలు, వెండి, నగల కొనుగోలు పథకం.. ఇలా ఏదైనా సరే మీరు కష్టపడి సంపాదించిన డబ్బును తప్పకుండా ఆదా చేస్తాయి.

మార్కెట్‌లోనే అత్యంత తక్కువ తరుగుకు నగలు కొని లబ్ధి పొందాలని మనసారా ఆహ్వానిస్తున్నా. సుస్వాగతం!

డబ్బులెవరికీ ఊరికే రావు!

డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

ప్రారంభోత్సవ ఆఫర్

బంగారు నగలపై ఇప్పటికే ఉన్న తక్కువ తరుగులో (V.A.) ఇంకా

1% తగ్గింపు

వజ్రాభరణాలు క్యారెట్‌కు ఇంకా

రూ.5000 తగ్గింపు

కాకినాడ, రాజమండ్రిలోనూ ఈ ప్రారంభోత్సవ ఆఫర్ కలదు.

ధరలు పోల్చండి!

నగల ధరలు కంపేర్ చేసేటప్పుడు ఈ డిజైన్ అలా ఉంది.. పనితనం ఇలా ఉంది.. అని మార్కెట్‌లో తికమక పెడుతున్నారా? లలితా జ్యువెల్లరిలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్ తీసుకోండి. ఆ నగను మొబైల్‌లో ఫొటో కూడా తీసుకోండి. రెండింటిని పెట్టుకుని నాలుగైదు షోరూంలలో కంపేర్ చేయండి. ఎక్కడ ధర తక్కువగా ఉంటే.. అక్కడే కొనండి!

లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

బంగారం • వజ్రం • వెండి

రాజమహేంద్రవరం: కంబాల చెరువు, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300. | కాకినాడ: బాలాజీ చెరువు సమీపం. ఫోన్: 0884-2373777.

అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు

విశాలాంధ్ర- విజయవాడ(పాయకాపురం): ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు నిరవధిక సమ్మె మినహా గత్యంతరంలేని పరిస్థితిలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షా మూడు వేల మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు నిరవధిక సమ్మెబాట పట్టారని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ ఓబులేసు అన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీలకు తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని జగన్ హామి ఇచ్చారని గుర్తు చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయిస్తుందన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. అంగన్ వాడీ కార్యకర్తల వేతనాల పెంపు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టుకు కేంద్రం 80 శాతం నిధులు ఇవ్వాల్సి ఉండగా దాన్ని 60 శాతానికి కుదించిందన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో ఆందోళనలు తీవ్రరూపం దాలుస్తాయని , ప్రభుత్వ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ వి.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ 250 అంగన్‌వాడీ ప్రాజెక్టుల వద్ద జరుగుతున్న సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు మద్దతు తెలిపాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఐసీడీఎస్ బడ్జెట్‌ను రూ.25 వేల కోట్ల నుండి రూ.15 వేల కోట్లకు తగ్గించిందన్నారు. అంగన్‌వాడీల సమస్యలను సహృదయంతో పరిష్కరించాల్సిన ప్రభుత్వం పట్టింపులకు పోయి సమ్మెను బలప్రయోగంతో అణచివేయాలని ప్రయత్నిస్తోందని మండి పడ్డారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాద్ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వం కంటి తుడుపుగా చర్చలు జరుపుతోందని, సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. కార్మికుల వేతనాలపై సుప్రీం కోర్టు తీర్పులను సైతం ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆరోపించారు. అంగన్‌వాడీ కార్యకర్తలవి న్యాయమైన డిమాండ్లన్నారు. వాటిని సాధించేవరకు అన్ని కార్మిక సంఘాలు మద్దతుగా నిలుస్తాయని చెప్పారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భారతి, నాయకులు ఎ.రవిచంద్ర, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్ కుమార్, ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ దుర్గాభవాని, ఐద్వా నాయకురాలు శ్రీదేవి, వివిధ యూనియన్‌ల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ముందుగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు యు.ఉమామహేశ్వరరావు అంగన్‌వాడీలకు మద్దతుగా సమావేశంలో తీర్మానాలను ప్రవేశ పెట్టారు.

మున్సిపల్ ఎంప్లాయీస్ ప్రథమ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రథమ మహాసభ పోస్టర్‌ను శుక్రవారం విజయవాడ రెవెన్యూ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు దొప్పలపూడి ఈశ్వర్, అక్కరబోయిన అప్పల రాజు మాట్లాడుతూ మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల్లో ఐక్యత కోసమే రాష్ట్ర ప్రథమ మహాసభ నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్‌లలో పని చేస్తున్న అన్ని క్యాడర్ మినిస్టీరియల్, శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, విభాగాల ఉద్యోగుల కోసం, వారిలో ఐక్యత కోసం నగరపాలక సంస్థల వ్యవస్థీకృత అభివృద్ధి, హక్కులు కాపాడుకుంటూ ఉద్యోగుల ప్రయోజనాలు సాధించుకోవాలన్న ధ్యేయంతో ఆంధ్ర ప్రదేశ్ మునిసిపల్ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ ఏర్పడిందన్నారు. ఈ సమావేశంలో హాజరైన సభ్యుల ఏకాభిప్రాయంతో మున్సిపల్ ఉద్యోగుల సమస్యల సాధనకు అడ్‌హాక్ కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం విశాఖపట్నంలోని గురజాడ కళాక్షేత్రం వేదికగా ఆంధ్ర ప్రదేశ్ అసోసియేషన్ ప్రథమ మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమం కోసం ఉద్యమించాలి

లింగమయ్య, పోతులయ్య

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : గొర్రెలు, మేకల పెంపకందార్ల సంక్షేమం, జీవనోపాధి కోసం ఉద్యమించాలని చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి.లింగమయ్య, గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోతులయ్య పిలుపునిచ్చారు. అనంతపురంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గొర్రెలు, మేకల పెంపకదారుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా వారు తమ వృత్తిని కోల్పోతున్నారని తెలిపారు. కార్పొరేట్ వ్యాపారులు గొర్రెలు, మేకల పెంపకదారుల వృత్తిని కబళిస్తున్నారని మండిపడ్డారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా, గొర్రెలు, మేకల పెంపకం దారుల సంక్షేమం, జీవనోపాధి కల్పన, జీవాల సంరక్షణ సమస్యలపై భవిష్యత్తులో ఐక్య ఉద్యమాలు చేయాలని డోన్ సదస్సు పిలుపునిచ్చినట్లు వివరించారు. గొర్రెలు, మేకల పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలపై జనవరి మూడో వారంలో గుంటూరులో రాష్ట్ర ఫెడరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై వారికి అవగాహన కల్పించడానికి రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఇటీవల డోన్ సదస్సులో అనేక తీర్మానాలు ఆమోదించామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా గొర్రెలు, మేకల పెంపకం దారులకు 90 శాతం సబ్సిడీతో రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు మంజూరు చేసి జీవనోపాధి కల్పించాలని, సహకార సంఘాలకు, జిల్లా యూనియన్లకు నూతనంగా ఏర్పడిన జిల్లాల ఆధారంగానే ఎన్నికలు నిర్వహించాలని, రాష్ట్ర ఫెడరేషన్ ఎన్నికలు జరపాలని, గొర్రెలు, మేకలకు సీజనల్ వారీగా వ్యాక్సిన్లు అందించి మరణాలను తగ్గించాలని, మొబైల్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి సన్నజీవాలకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని, జీవో నంబరు 559, 1016 ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో బంజరు భూములు, లంక భూములు, గ్రామ ఉమ్మడి భూములు, జీవాల మేత నిమిత్తం, గొర్రెలు, మేకల పెంపకం దారుల సహకార సంఘాలకు కేటాయించాలని, పుల్లరి, శిస్తులు, జరిమానాలు రద్దు చేయాలని, పెంపకందారుల పిల్లలకు శిక్షణ ఇచ్చి రైతు భరోసా కేంద్రాల్లో వెటర్నరీ అసిస్టెంట్లుగా నియమించాలని, కరువు ప్రాంతాల్లో బోర్లు వేసి నీటి సౌకర్యం కల్పించాలని, 50 సంవత్సరాలు నిండిన పెంపకం దారులకు రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలని తీర్మానించినట్లు వివరించారు.

రాష్ట్ర నూతన సమితి ఎన్నిక

గొర్రెలు, మేకల పెంపకం దారుల రాష్ట్ర నూతన సమితిని 27 మందితో ఎన్నుకున్నారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా కె.రామాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులుగా పొట్టేలు పెంటయ్య (ఏలూరు), ఉపాధ్యక్షులుగా బి.వి.రమణ యాదవ్ (అన్నమయ్య), బాలకృష్ణ (అనంతపురం), బి.కె.రామాంజనేయులు (కర్నూలు), ప్రధాన కార్యదర్శిగా కోట్ల పోతులయ్య (అనంతపురం), సహాయ కార్యదర్శులుగా ఎం.నారాయణబాబు (తిరుపతి), చింతల కృష్ణ (ఎన్‌టీఆర్ జిల్లా), డి.శ్రీనివాసులు యాదవ్ (నంద్యాల), కోశాధికారిగా వెంకటశివుడు (నంద్యాల) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు నీళ్లపాళ్ల రామకృష్ణ, చేతివృత్తి దారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సి.వి.హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు నాగప్ప, జిల్లా నాయకులు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్మికుల సమ్మెకు మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మద్దతు

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్రవ్యాప్తంగా గత మూడు రోజులుగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, వేతనాలు పెంపుదల చేయాలని సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్మికులకు ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు తెలిపింది. అంగన్‌వాడీల ఆందోళనలో పాల్గొనాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే. స్రవంతి ఎం.రమేష్ బాబు మధ్యాహ్న భోజన కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గొల్లపూడి లోని ఏఐటీయుసీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి గత ఎన్నికల ప్రచారంలో తెలంగాణ కంటే రూ.1000 అదనంగా ఇస్తానన్న హామీని అంగన్‌వాడీ కార్మికులకు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం గ్రాట్యుటీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎప్పుడో 2019లో పోరాటాల ఫలితంగా పెంచిన వేతనాలను... ఈ ప్రభుత్వం తామే పెంచామని గొప్పలు చెప్పుకుంటూ ప్రచారం చేస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కూడా 2019లో 2000 వేతనాలు పెంచుతూ ఇచ్చిన అప్పటి జీఓనే అమలు చేస్తున్నదన్నారు. ఏమి చేశానో చెప్పుకోలేని పరిస్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారని ఎద్దేవా చేశారు. అక్రమ నిర్బంధాలు, దౌర్జన్యంతో కార్మికుల ఉద్యమాన్ని అణిచివేయడం తగదన్నారు. అంగన్‌వాడీ కార్మికుల ఉద్యమానికి సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నామని స్పష్టం చేశారు.

జనవరి 20 నుంచి 'ఇంటింటా కాంగ్రెస్'

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: జనవరి 20 నుంచి రాష్ట్రంలో ఇంటింటా కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు చెప్పారు. రాష్ట్రంలో జగన్, కేంద్రంలో బీజేపీలు కాంగ్రెస్ పార్టీకి ప్రధాన రాజకీయ ప్రత్యర్థులని స్పష్టం చేశారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో వరుసగా మూడు రోజులు జరిగిన పొలిటికల్ ఎఫైర్స్, కో ఆర్డినేషన్ కమిటీ సమావేశాల్లోని వివిధ అంశాలను శుక్రవారం ఆయన మీడియాకు వివరించారు. మూడో రోజు ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ విభాగాల చైర్మన్లతో సమావేశం జరిగిందన్నారు. ఈనెల 28న కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకినాడలో 29న ఏఐసీసీ శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అతి త్వరలోనే సార్వత్రిక ఎన్నికలు జరగనున్నందున రాబోయే 60 నుంచి 70 రోజులకు ఎన్నికల ప్రణాళిక రూపొందించామన్నారు. సీడబ్ల్యూసీ నిర్ణయానుసారం ఓబీసీ డిక్లరేషన్‌ను త్వరలోనే ప్రకటించడానికి ప్రణాళిక రూపొందించామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడే క్రమంలో 'ఇండియా' కూటమి భాగస్వామ్యులతో పాటు సీపీఐ, సీపీఎంతో కలిసి ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటామని, ఒక ఉమ్మడి అజెండాతో ముందుకు వెళతామని ఆయన వెల్లడించారు. శ్రీకాకుళం, అనకాపల్లికి చెందిన నేతలను కాంగ్రెస్‌లోకి రుద్రరాజు ఆహ్వానించారు.

వివేకా హత్య కేసులో సునీత ఇంప్లీడ్ పిటీషన్

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: మాజీ మంత్రి, ఎంపీ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆయన కూతురు వైఎస్ సునీతా రెడ్డి తెలంగాణ హైకోర్టులో శుక్రవారం ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. శివశంకర్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా హతుడు వివేకా కుమార్తె సునీత ఈ విచారణలో ఇంప్లీడ్ అయ్యారు. సీబీఐ కూడా సునీత ఇంప్లీడ్ కావడంపై తమకు అభ్యంతరం లేదని కోర్టుకు తెలిపింది. ఈ క్రమంలో తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు తెలిపింది.

జగన్ అక్రమాస్తుల కేసు మూడు నెలలకు వాయిదా

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసులపై తెలంగాణ హైకోర్టులో మాజీ ఎంపీ హరిరామ జోగయ్య దాఖలు చేసిన పిల్‌పై విచారణ కొనసాగింది. ప్రజాప్రతినిధుల కేసులపై త్వరితగతిన విచారణ చేపట్టాలంటూ సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో సుమోటో పిల్‌గా హైకోర్టు విచారణకు తీసుకుంది. సీఎం జగన్‌కు, సీబీఐకి నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు విచారణ చేస్తున్న సుమోటో పిల్‌తో కలిపి జగన్ కేసుల పిటిషన్లను జత పరచాలని రిజిస్ట్రీకి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కాగా జగన్‌పై ఉన్న కేసులు వచ్చే ఎన్నికల లోపు విచారణ పూర్తి చేసి తీర్పునివ్వాలని పిటిషనర్ వాదనలు వినిపించారు. ఇప్పటికే 20 కేసుల్లో డిశ్చార్జ్ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని కోర్టులో సీబీఐ ప్రస్తావించింది. జనవరి 5 లోపు డిశ్చార్జ్ పిటిషన్లను విచారిస్తామని సీబీఐ కోర్టు చెప్పిందని సీబీఐ తరపు న్యాయవాది వివరించారు. మరో మూడు కేసుల్లో స్టే ఉందని కోర్టుకు సీబీఐ న్యాయవాది చెప్పారు. రెండు పక్షాల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను మూడు నెలలకు వాయిదా వేసింది.

ఆశా వర్కర్ల డిమాండ్లు పరిష్కరించాలి

జె.డి.లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఎన్‌హెచ్‌ఎం స్కీమ్ కింద ఆశా వర్కర్లు పేద ప్రజలకు ఆరోగ్యపరమైన సేవలందించటంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. అటువంటి వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జె.డి.లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. అలంకార్ సెంటర్ వద్ద ఆశా వర్కర్లు 36 గంటల ధర్నా, వంటా-వార్పు కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగింది. వీరికి సంఘీభావం తెలియజేసేందుకు వచ్చిన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కనీస వేతనాలు చెల్లించాలని, పనిభారాన్ని తగ్గించాలని, ఆన్ లైన్ లేదా రికార్డు పనులు ఏవైనా ఒకపని ఒక్కసారి మాత్రమే చేయించాలని, మొబైల్ వర్క్‌పై శిక్షణ ఇవ్వాలని, ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్, మెటర్నటీ లీవ్స్ అమలు చేయాలని, పీహెచ్‌సీకి పిలిపించిన ప్రతి సందర్భంలోనూ టీఏ, డీఏలు ఇవ్వాలని, రూ.10 లక్షల గ్రూప్ బీమా, పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలని కోరుతున్నారని, వారితో చర్చలు జరిపి పరిష్కరించాలని ఆయన సూచించారు. ఆశాల సమస్యలను తాను కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ ద్వారా తెలియజేస్తానని హామీ ఇచ్చారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా వర్కర్లపై పని భారాన్ని పెంచిందని, రూ.10 వేలు వేతనం ఇస్తున్నామనే పేరుతో 24 గంటలూ చాకిరీ చేయిస్తున్నారన్నారు. మొబైల్ వర్క్ శిక్షణ ఇవ్వకుండా అనేక రకాల యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకుని పని చేయాల్సిందేనని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. సెల్ ఫోన్లు పనిచేయకపోతే సొంత ఫోన్లు కొని పనిచేయాలని లేకుంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామనే బెదిరింపులు నిత్యకృత్యం అయ్యాయని విమర్శించారు. ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించని పక్షంలో భవిష్యత్‌లో చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించడానికి, అవసరమైతే సీఎం క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించడానికి కూడా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర నాయకులు పి.రోజా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అప్పారావు, పిల్లి నరసింహారావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు హనుమంతు, కరీముల్లా, తిరుపతయ్య, రైల్వే వర్కర్స్ యూనియన్ నాయకులు ఆదిలక్ష్మి, విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి వి.వెంకటేశ్వరరావు, ఆవాజ్ యూనియన్ రాష్ట్ర నాయకులు చిష్టి, పెన్షనర్స్ యూనియన్ నాయకులు ఎం.ఎస్.పాత్రుడు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో మహిళ మృతి

విశాలాంధ్ర-ఎ.కొండూరు: ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో కిడ్నీ వ్యాధి మరొక మహిళను బలిగొంది. షేక్ ఫాతిమున్నీసా (55) శుక్రవారం ఉదయం తిరువూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె భర్త గాలి షరీఫ్ తెలిపిన వివరాల ప్రకారం, తన భార్య ఫాతిమున్నీసా ఆరు నెలలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతుందని, విజయవాడలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో లక్ష రూపాయల వరకు ఖర్చు పెట్టి వైద్యం చేయించామని, అయితే ఇటీవల వ్యాధి తీవ్రత ఎక్కువైందని తెలిపారు. దీంతో ఆర్థిక స్థోమత లేక తిరువూరు ప్రభుత్వాస్పత్రిలో వైద్యం చేయించా మన్నారు. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఫాతిమున్నీసా మృతదేహానికి సీపీఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్, షేక్ కరిముల్లా నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

దళితుల హక్కుల కోసం ఉద్యమిద్దాం

జేవీ ప్రభాకరరావు, కరవది సుబ్బారావు

విశాలాంధ్ర-కాకినాడ/పిఠాపురం: దళితులు కోల్పోతున్న హక్కుల కోసం ఉద్యమిం చాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో దళిత వాడలను అభివృద్ధి చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు జేవీ ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు అన్నారు. డీహెచ్‌పీఎస్ కాకినాడ జిల్లా ప్రథమ మహాసభ శుక్రవారం ఉదయం పిఠాపురంలో స్థానిక సూర్యరాయ గ్రంథాలయంలో తోకల ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా జేవీ ప్రభాకర్ రావు, కరవది సుబ్బారావు హాజరయ్యారు. ముందుగా సీనియర్ నాయకులు పెద్దిరెడ్ల సత్యనారాయణ మృతి వీరులకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం కరవది సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలో వచ్చిన నాటి నుంచి దళితులపై దాడులు ఎక్కువయ్యాయని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలిగిస్తున్నారని, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కరువైందని తెలిపారు. కేంద్రం చేస్తున్న అరాచకాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం సమర్థిస్తోందని, బీజేపీ దళిత వ్యతిరేక ద్రోహి పార్టీ అని అన్నారు. ఆ పార్టీకి మద్దతు పలికిన పార్టీలన్నిటిని ఓడించాలని, అప్పుడే దళితులు కోల్పోతున్న పథకాలన్నీ తిరిగి పొందగలమన్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రతినిధులే దాడులు చేస్తున్నారని, వారికి రాష్ట్ర ప్రభుత్వం కొమ్ముకాస్తోందని విమర్శించారు. దళితులపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీలకు విద్యను దూరం చేసేందుకే నూతన విద్యా విధానాన్ని పాలకులు తీసుకువస్తున్నారని, ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. జేవీ ప్రభాకరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు అమలవుతున్న పథకాలకు ఎగనామం పెట్టిందని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. విభజించి పాలించేందుకు 56 కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని, అయితే వాటి నుంచి ఒక్క రూపాయి రుణం కూడా మంజూరు చేయకుండా సంవత్సరాలుగా కాలయాపన చేసిందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, నమ్మించి మోసం చేశారని అన్నారు. డీఎస్సీ, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా అమలు చేసి దళితవాడలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. తోకల ప్రసాద్, సీపీఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాల మంజూరు ప్రచారార్భాటమేనని, పట్టాలిచ్చిన ఇళ్ల స్థలాలు ఎక్కడో ఇప్పటివరకు చూపించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా కన్వీనర్ సాకా రామకృష్ణ, ఆర్టీఏ చట్టం జిల్లా అధ్యక్షులు బల్ల సురేష్, కేశవరపు అప్పలరాజు, పెద్దిరెడ్ల సత్యనారాయణ, మీసాల అన్నవరం, పవన్ కుమార్, శ్రీకాంత్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు. మహాసభ అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది.

మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

ఏఐకేఎస్ బహిరంగ సభలో వక్తల పిలుపు

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: దేశంలో రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, 10 సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని, 2024 ఎన్నికలలో మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షులు అశోక్ ధావలె రైతులకు పిలుపునిచ్చారు. కర్నూలు నగరంలో ఏఐకేఎస్ జాతీయ సమావేశాల సందర్భంగా పాతబస్టాండ్ వద్ద బహిరంగ సభ నిర్వహించారు. అంతకుముందు, సుందరయ్య భవన్ నుంచి బహిరంగ సభ వేదిక వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య అధ్యక్షత వహించిన సభలో అశోక్ ధావలె మాట్లాడుతూ దేశంలో రైతులు, దళితులు, వ్యవసాయ కూలీలు, యువత, కార్మికులు ఎవరూ సంతోషంగా లేరన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. 10 సంవత్సరాలలో 4 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. కేరళ రాష్ట్రం వరి పంటకు క్వింటాల్‌కు రూ.10,800 గిట్టుబాటు ధర కల్పించిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో అంగన్‌వాడీ కార్మికుల సమ్మెకు ఏఐకేఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందన్నారు. కరువుతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ క్రిష్ణన్ మాట్లాడుతూ బీజేపీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మోదీని అధికారం నుంచి దించేందుకు రైతులు, కార్మికులు, యువత, వ్యవసాయ కూలీలు ఏకం కావాలన్నారు. ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా, మాజీ ఎమ్మెల్యే గఫూర్, ఏఐకేఎస్ ఆర్థిక కార్యదర్శి కృష్ణప్రసాద్, తెలంగాణా రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.సాగర్, జాతీయ సమితి సభ్యులు అజిత్ సాహోల్, రవీంద్రన్, ముకున్‌సింగ్, వినోద్‌కుమార్, ఎస్.కె.శ్రీజా, షణ్ముగం, ఇంద్రజిత్‌సింగ్, కేశవరావు, సూర్యనారాయణ, హరిబాబు, మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి, రైతు సంఘం నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సీఐటీయూ నాయకులు గౌస్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు. సభలో ప్రజానాట్య మండలి కళాకారులు ఆలపించిన గేయాలు అలరించాయి.

కానిస్టేబుల్ కుటుంబానికి రూ.30 లక్షల చెక్కు అందజేత



విశాలాంధ్ర- విజయవాడ: విధి నిర్వహణలో అమరుడైన కానిస్టేబుల్ సత్యకుమార్ కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.30 లక్ష ల ఎక్స్‌గ్రేషియా చెక్కును ఆయన కుటుంబానికి సీఎం వైఎస్ జగన్ శుక్రవారం అందజేశారు. విధి నిర్వహణ కోసం కడప నుండి భాకరాపేట వద్ద ఉన్న ఏపీఎస్‌పీ బెటాలియన్‌కు బైక్‌పై వస్తున్న 2005 బ్యాచ్‌కి చెందిన కానిస్టేబుల్ (పీసీ 226) సత్యకుమార్‌పై అకస్మాత్తుగా చెట్టు విరిగిపడి అక్కడికక్కడే చనిపోయాడు. ఈ ప్రమాదం భాకరాపేట సమీపంలోని మలినేనిపట్నం వద్ద జరిగింది. ఈ ఘటనను డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించిన సీఎం కానిస్టేబుల్ కుటుంబానికి సానుభూతి తెలపడంతో పాటు ప్రభుత్వం నుండి 30 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అందులో భాగంగా సత్యకుమార్ సతీమణి శ్రీరివెళ్ల రాజీ, కుమారుడు సంతోశ్‌కుమార్‌కు రూ.30 లక్షల చెక్కును సీఎం అందించారు. ఇంటర్ చదువుతున్న కానిస్టేబుల్ కుమారుడు డిగ్రీ పూర్తి చేసిన వెంటనే ఉద్యోగం కల్పించే విధంగా జీఓ జారీ చేయాలని తన కార్యాలయ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

రాబోయే ఎన్నికల్లో టీడీపీకి జీరో స్థానాలు: సజ్జల

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రాబోయే ఎన్నికల్లో టీడీపీకి జీరో స్థానాలు వస్తాయని, కుప్పంతో సహా అన్ని స్థానాల్లోనూ టీడీపీ ఓటమి తథ్యమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మా పార్టీ ఇన్‌చార్జిలను మార్చుకుంటే బాబుకు నొప్పేంటి ? అని సూటిగా ప్రశ్నించారు. ఏపీ సచివాలయం మీడియా పాయింట్ దగ్గర శుక్రవారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. జగన్ అత్యంత పారదర్శక పాలనపై అన్ని వర్గాల్లోనూ సంతోషం ఉందన్నారు. వైసీపీ 175కి 175 స్థానాల్ని కైవసం చేసుకుంటుందని పునరు ద్ఘాటించారు. చంద్రబాబు, లోకేశ్, పవన్‌కళ్యాణ్‌లు ఏపీకి గెస్టులేనని విమర్శించారు. ఏపీ రాజకీయాలకు వీరు అనర్హులన్నారు. సీఎం జగన్ నాలుగున్నరేళ్లుగా అమలు చేసే ప్రతీ కార్యక్రమాన్ని దుష్ప్రచారం చేయడాన్ని తప్పుబట్టారు. ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల ప్రభావంతో వేల మంది చనిపోయారని, ఈరోజు కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుతో, సీఎం జగన్ శాశ్వత పరిష్కారం చూపారన్నారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada-520002 (A.P.)
E PROCUREMENT SHORT TENDER NOTICE
NIT No.19 /MAU61-USI0HB(OTH)/121/2023-IFR2, Dated: 05-12-2023
Name of Work: "Supply of Chemicals to water treatment plant & Sewerage treatment plant at Interim Government complex, Velagapudi"-Estimate Amount: Rs.4,85,000/-
The bid can be downloaded on AP e-procurement portal from 16-12-2023 to 22-12-2023 up to 15.00 Hrs. Due date for submission of Bid 22-12-2023 up to 15.30 Hrs, Technical bid opening 13.12.2023 @16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in .
Sd/- Commissioner, APCRDA, Vijayawada.

శనివారం
16-12-2023
విజయవాడ ప్రచురణ
సంపుటి : 72, సంచిక : 174
పేజీలు : 8, వెల: రూ.5.00
Simultaneously published from
Vijayawada, Hyderabad, Visakapatnam,
Kurnool, Tirupathi, Karimnagar, Khammam

www.visalaandhra.com
స్థాపితం : 1952
విశాలాంధ్ర
VISALAANDHRA Regd No.VJ/042/2021-23
అక్షరాక్షరం అభ్యుదయం

5 వేల కోట్ల కేసుల పెండింగ్

దిల్లీ: దేశంలోని వేర్వేరు కోర్టుల్లో మొత్తం 5కోట్లకు పైనే కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. వీటిలో ఒక్క సుప్రీంకోర్టులోనే 80వేల కేసులు అపరిష్కృతంగా ఉన్నాయని తెలిపింది.

ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రాం మేఘ్వాల్ లోకసభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. డిసెంబర్ 1 నాటికి దేశ వ్యాప్తంగా వివిధ కోర్టుల్లో మొత్తంగా 5,08,85,856 పెండింగ్ కేసులు ఉండగా.. 61లక్షల కేసులు 25 హైకోర్టుల్లో వేర్వేరు స్థాయిల్లో ఉన్నట్లు పేర్కొన్నారు.

ముందే ఎన్నికలు

- పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి
- 175 నియోజకవర్గాల్లో గెలుపే మన లక్ష్యం
- సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు
- జనవరి నుంచి పెన్షన్ రూ.3 వేలకు పెంపు
- ఆరోగ్యశ్రీ పరిమితి రూ.25 లక్షలకు
- విశాఖలో లైట్ మెట్రో డీపీఆర్‌కు కేబినెట్ ఆమోదం

విశాలాంధ్ర బ్యూరో–అమరావతి :

వచ్చే ఏడాది జరగనున్న సాధారణ ఎన్నికలకు గడువు కంటే 20రోజులు ముందుగానే ఎన్నికల షెడ్యూల్ విడుదల కాబోతోంది. అమరావతి సచివాలయంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఈ విషయం వెల్లడించారు. ముందుగానే ఎన్నికల నోటిఫికేషన్ రాబోతుందని, పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని మంత్రులకు సీఎం పిలుపునిచ్చారు. మార్చి మొదటివారంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని అందరూ భావిస్తుండగా... సీఎం వ్యాఖ్యలతో ఫిబ్రవరిలోనే ఎన్నికల షెడ్యూలు విడుదలయ్యే పరిస్థితులు కనపడుతున్నాయి. మంత్రులు మరింత కష్టపడాలని, ముఖ్యంగా క్షేత్రస్థాయిలో సమర్థంగా పని చేయాలని సీఎం జగన్ సూచించారు. మంత్రులు తమ నియోజకవర్గాల్లోనే ఉంటూ పార్టీ గెలుపు కోసం కష్టపడాలని సూచించారు. మనం చేసిన మంచిని ప్రజలకు కళ్లకు కట్టినట్లు చూపించాలని, మరోవైపు ప్రతిపక్ష పార్టీలు, ఎల్లో మీడియా చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని మంత్రులకు సూచించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం సీఎం మంత్రులతో విడిగా మాట్లాడారు. ప్రతిపక్షాల విమర్శలను తేలిగ్గా తీసుకోవద్దని, ఎక్కడికక్కడ గట్టిగా కౌంటర్లు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే పార్టీలో అసంతృప్తులున్న చోట నేతలు చొరవ తీసుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మనం చేసిన మంచి పనులను పరిగణనలోకి తీసుకుంటే...వచ్చే ఎన్నికల్లో మనం గెలవడం కాదు, 175కి 175 స్థానాల్లో విజయం సాధించి చరిత్ర సృష్టించాలి... అదే మన లక్ష్యం కావాలి. అందుకోసం కొన్ని నియోజకవర్గాల్లో మార్పులు చేయాల్సి వస్తుంది. అంతమాత్రాన ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదు. పార్టీ కోసం పనిచేసే ఏ ఒక్కరినీ వదులుకోం. త్యాగాలకు సిద్ధపడే వారికి మంచి అవకాశాలను కల్పిస్తామని సీఎం మంత్రులకు మార్గనిర్దేశం చేశారు. ఇక సుమారు 45 అంశాలపై చర్చించిన రాష్ట్ర మంత్రివర్గం వివిధ కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా వైయస్సార్ ఆరోగ్య శ్రీ, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలపై కేబినెట్లో విస్తృత చర్చ జరిగింది. ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడంపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మంత్రివర్గం సమావేశం జరుగుతుండగా రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మరణ వార్త తెలుసుకుని సీఎం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రెండు నిమిషాలు మౌనం పాటించి కేబినెట్ సభ్యులు సంతాపం తెలిపారు. వచ్చే జనవరి నుంచి సామాజిక పెన్షన్‌ను రూ. 2,750 నుంచి రూ. 3,000 పెంచాలని మంత్రివర్గం నిర్ణయించింది. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ఉచిత చికిత్స పరిమితిని రూ.25 లక్షలకు పెంపునకు ఆమోదం తెలిపినట్లు కేబినెట్ నిర్ణయాలను మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు. దీనివల్ల 90 శాతం కుటుంబాలకు ఆరోగ్య శ్రీ సేవలు అందుతాయని, ఈ నెల 18 నుంచి ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేపడతామని మంత్రి తెలిపారు. ఆరోగ్యశ్రీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, దీనికింద చికిత్స పొందే వారికి రవాణా ఖర్చుల కింద రూ. 300 ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే ఆరోగ్య శ్రీ కింద చికిత్స పొందిన వారికి మందులను కూడా డోర్ డెలివరీ చేయాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు.

మంత్రివర్గం తీసుకున్న మరికొన్ని నిర్ణయాలివే

- వైద్య ఆరోగ్య రంగంలో వివిధ స్థాయిల్లో పోస్టుల భర్తీ, జనవరి 1నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష అమలు
- శ్రీకాకుళం, కాకినాడ, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రుల్లో క్యాన్సర్ చికిత్స విభాగాలు ఏర్పాటు
- కుల, ఆదాయ ధ్రువీకరణాల పత్రాల మంజూరులో సంస్కరణలకు కేబినెట్ ఆమోదం, ఇకపై గ్రామ సచివాలయాల్లోనే పొందే అవకాశం
- కోర్టుల్లో పనిచేసే సిబ్బంది, పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా డీఏ, డీఆర్ చెల్లింపు
- యాంటీ నక్సల్ ఆపరేషన్‌లో పనిచేసే టీమ్స్‌కు 15శాతం అలవెన్స్ పెంపు
- 51 రోజుల పాటు ఆడుదాం ఆంధ్రాలో 31 లక్షల మంది రిజిస్ట్రేషన్, బ్రాండ్ అంబాసిడర్‌గా అంబటి రాయుడు
- పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు ఏర్పాటు
- ఈ నెల 21న సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబుల పంపిణీ, ఏఐ టూల్ పంపిణీ
- జనవరి 10 నుంచి 23 వరకు మహిళలకు ఆసరా నాలుగో విడత కార్యక్రమం, జనవరి చివరి నుంచి చేయూత
- 45 నుంచి 60 ఏళ్లలోపు ఉన్న మహిళలకు ఆర్థిక సహాయం కొనసాగింపు
- ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు కెబినెట్ నిర్ణయం
- ఇకపై ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం మెరిటైం బోర్డు

- మిగతా 5 లో

పట్టు వీడని విపక్షాలు

- అమిత్‌షా ప్రకటన చేయాల్సిందే
- పార్లమెంటుకు, ఎంపీలకు రక్షణ ఏది?
- ఇండియా కూటమి ఎంపీల డిమాండ్
- ఆప్ ఎంపీ చద్దాకు ధన్కర్ వార్నింగ్
- ఉభయసభలు వాయిదా
- గాంధీ విగ్రహం వద్ద ధర్నా

న్యూదిల్లీ:

పార్లమెంటు ఉభయసభలు శుక్రవారం కూడా దద్దరిల్లాయి. పార్లమెంటుకు భద్రతా వైఫల్యంపై మోదీ సర్కారు సమాధానం చెప్పాల్సిందేనని ప్రతిపక్ష ఇండియా కూటమి డిమాండ్ చేసింది. కేంద్ర హోంమంత్రి సభకు రావాలని, భద్రతా వైఫల్యంపై సమాధానం చెప్పాలని విపక్ష సభ్యులు పట్టుబట్టారు. దీంతో శుక్రవారం లోక్‌సభ, రాజ్యసభ ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే వాయిదా పడ్డాయి. భద్రతా వైఫల్యంపై అమిత్‌షా ప్రకటన చేయాలని, దానిపై చర్చకు అనుమతించాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. మరోవైపు, సస్పెన్షన్‌కు గురైన ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేశారు. అసలు నిందితుడు బీజేపీ ఎంపీని వదిలి తమను సస్పెండ్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. 14 మంది ప్రతిపక్ష ఎంపీలపై సస్పెన్షన్ అనంతరం వాయిదా పడిన ఉభయసభలు శుక్రవారం తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై కేంద్ర హోంమంత్రి ప్రకటన కోసం విపక్ష సభ్యులు పట్టుబట్టారు. దీంతో లోకసభను స్పీకర్ ఓంబిర్లా మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా

- మిగతా 5 లో

పార్లమెంటు భద్రతా లోపం ఘటన
పోలీసు కస్టడీకి ప్రధాన సూత్రధారి
8లో

జగన్‌కు ఓటమి భయం

- రాష్ట్రాభివృద్ధిని పూర్తిగా వెనక్కి నెట్టారు...
- రిషికొండ ప్యాలెస్ నిర్మాణంలో రూ.150 కోట్ల కుంభకోణం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

విశాలాంధ్ర–విశాఖ :

వచ్చే ఎన్నికల్లో దాదాపు 82 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను, ఎంపీలను మారుస్తామని చెప్పడం ద్వారా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముందే ఓటమిని అంగీకరించారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. విశాఖలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వాధికారాలను తన వద్దే ఉంచుకున్న జగన్ వచ్చే ఎన్నికల్లో అత్యధిక సిట్టింగ్ ఎమ్మెల్యేలను మారుస్తామని చెబుతూ తన వైఫల్యాలను వారిపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఉప ముఖ్యమంత్రులు డమ్మీలని... బడ్జెట్ అంతా తన అదుపులో పెట్టుకుని మిగతా అందరినీ నిమిత్తమాత్రులుగా జగన్ మార్చేశారని తెలిపారు. మంచి అయినా, చెడు అయినా జగనే కారణమన్నారు. అభివృద్ధిలో రాష్ట్రాన్ని పూర్తిగా వెనక్కి నెట్టారని, ఒక్క పరిశ్రమ, ఒక్క సాగునీటి ప్రాజెక్టుగానీ కట్టలేదని, రోడ్లన్నీ గుంతలు పడ్డాయని, విశాఖలో రుషికొండకు గుండు కొట్టి రూ.420 కోట్లతో ప్యాలెస్ కట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు ఊడిపోయిన గేటు పెట్టలేకపోయారని, మరో గేటు కూడా ఊడిపోయిందని, అన్నమయ్య ప్రాజెక్టు నిర్వహణకు నిధులు అవసరమని ఇంజనీర్లు చెప్పినా కేటాయించలేదని అన్నారు. రాష్ట్రంలో 460 మండలాల్లో కరువు తాండవిస్తున్నా విస్మరించారని తెలిపారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడప జిల్లా పరిషత్ సమావేశంలో కడపను కరువు జిల్లాగా ప్రకటించాలని తెలుగుదేశం సభ్యుడు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వైసీపీ సభ్యులతో కలిసి ఏకగ్రీవంగా ఆమోదించారని చెప్పారు. జగన్ ఎన్నికలకు ముందు రాష్ట్రమంతా తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత తుపాను వల్ల రైతులు నష్టపోతే కనీసం పొలంలోకి దిగి నష్టాన్ని పరిశీలించలేదని, అధికారులు ఏర్పాటు చేసిన వేదికపై నుంచి నష్టాన్ని పరిశీలించటం దారుణమని విమర్శించారు. తెలంగాణలో కేసీఆర్ కనీసం హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాడని, విద్యుత్ సరఫరాను మెరుగుపరిచాడని, నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించాడని, అయితే అహంభావం వల్ల ఎన్నికల్లో ఓడిపోయాడని అన్నారు. రాష్ట్రానికి ఏమీ చేయని జగన్... కేసీఆర్‌ను మించిన దురహంకారి, పెద్ద నియంత అని అభివర్ణించారు. సర్వాధికారాలనూ జగన్ తన వద్దే ఉంచుకున్నారని, ఆత్మాభిమానం లేని వైసీపీ శాసనసభ్యులు ఒక్కరు కూడా నోరు విప్పడం లేదన్నారు. ఇప్పటికైనా వారు నోరు తెరిచి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు. వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలందరినీ మార్చినా వచ్చే ఎన్నికల్లో జగన్‌కు ఓటమి తప్పదన్నారు. విశాఖను దోచుకోవడానికే పరిపాలనా రాజధాని డ్రామా నడిపారని తెలిపారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణంలో 150 కోట్ల

- మిగతా 5 లో

వైసీపీ నావకు చిల్లు

- దూకి పారిపోతే క్షేమం... లేకుంటే కొట్టుకుపోతారు
- శ్రీదేవి, మేకపాటి చేరిక సందర్భంగా చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో– అమరావతి:

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నావకు చిల్లు పడిందని, అది బయటపడే పరిస్థితి లేదని, దూకి పారిపోతే ప్రాణాలు కాపాడుకుంటారని, లేకపోతే కొట్టుకుపోతారని టీడీపీ అధినేత చంద్రబాబు హెచ్చరించారు. వైసీపీకి చెందిన ఉదయగిరి, తాడికొండ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి శుక్రవారం టీడీపీలో చేరారు. మాజీ ఎమ్మెల్సీ, చేనేత సంఘం నాయకుడు బూదాటి రాధాకృష్ణయ్య కూడా చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. రామచంద్రాపురం, తంబళ్లపల్లి, ఉదయగిరి, తాడికొండ, మంత్రాలయం, కోవూరు నియోజకవర్గాల నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావడంతో ఎన్టీఆర్ భవన్‌లో సందడి నెలకొంది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, పార్టీ నేతలు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తెనాలి శ్రావణ్ కుమార్, బూరగడ్డ వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీకి ప్రమాద ఘంటికలు మోగుతున్నాయన్నారు. జనవరి, ఫిబ్రవరిలో సైకిల్ స్పీడ్ మరింత పెరుగుతుందని, ఫ్యాన్ తిరగడం ఆగిపోతుందన్నారు. వారితో విభేదించారనే నెపంతో ఎంపీ రఘురామకృష్ణరాజును పోలీసు కస్టడీలో చిత్రహింసలకు గురిచేశారని, ఇదేనా ప్రజాస్వామ్యమని చంద్రబాబు ప్రశ్నించారు. సీఎం జగన్ అన్ని సంప్రదాయాలను, వ్యవస్థలను సర్వనాశనం చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక జగన్ ఎప్పుడైనా ప్రజలతో మాట్లాడారా అని అడిగారు. రాష్ట్రంలో అరాచక సైన్యాన్ని వదిలిపెట్టారని, ఎన్నికలకు ముందు ముద్దులు...ఇప్పుడు పిడిగుద్దులు అని వ్యాఖ్యానించారు. జగన్ అపరిచితుడని, చెప్పింది ఒక్కటీ చేయరని, తల్లికీ, చెల్లికీ కూడా జగన్ అపాయింట్‌మెంట్ ఇవ్వరని విమర్శించారు. రాష్ట్రంలో నియంతపాలన కొనసాగుతోందన్నారు. ఎవరూ ధైర్యంగా మాట్లాడే పరిస్థితి లేదన్నారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్న జగన్...కేంద్రం

- మిగతా 5 లో

ఇదీ లోకం!

కేంద్రానికి నివేదిక సమర్పిస్తాం

- కేంద్ర బృందం ప్రకటన
- తుపాన్, కరువుపై సీఎం జగన్‌తో సమీక్ష
- గ్రామ సచివాలయ వ్యవస్థకు కమిటీ ప్రశంస
- ఇతోధిక సాయమందించాలి: జగన్

విశాలాంధ్ర బ్యూరో–అమరావతి:

రాష్ట్రంలో కరువు, తుపాను ప్రభావంతో జరిగిన నష్టాలను అంచనా వేశామని, దీనికి సంబంధించిన పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామని కేంద్రం బృందం తెలిపింది. రాష్ట్రంలో వర్షాభావం, తుపాన్ అనంతర పరిస్థితులపై శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో కేంద్ర బృందం భేటీ అయింది. తుపాన్, కరువు పరిస్థితులపై అధ్యయనం కోసం కేంద్ర ప్రభుత్వం రెండు బృందాలను రాష్ట్రానికి పంపింది. క్షేత్ర స్థాయిలో తాము గుర్తించిన అంశాలను కేంద్ర బృందం

- మిగతా 5 లో

బాలికపై అత్యాచారం కేసులో

బీజేపీ ఎమ్మెల్యేకి 25 ఏళ్ల జైలు

సోన్‌భద్ర:

బాలికపై అత్యాచారం చేసిన కేసులో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యేకి ప్రజాప్రతినిధుల న్యాయస్థానం 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. దీంతో ఆయనపై అనర్హత వేటు పడింది. ప్రజా ప్రతినిధుల చట్టం ప్రకారం... రెండేళ్ళ,

- మిగతా 5 లో

రోడ్డు ప్రమాదంలో

ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి

విశాలాంధ్ర బ్యూరో–అమరావతి/ఉండి:

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఏలూరు జిల్లా ఉండి మండలం చెరుకువాడ వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారును.. ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం భీమవరంలో జరుగుతున్న అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఏలూరు నుంచి ఎమ్మెల్సీ కారులో వెళ్తుండగా... భీమవరం నుంచి ఆకివీడు వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎమ్మెల్సీ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా... డ్రైవర్, గన్‌మెన్, ఆయన పీఏ తీవ్రంగా

- మిగతా 5 లో

సంపాదకీయం

పునరుత్తేజితం అవుతున్న “ఇండియా”

రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ అధికారం కోల్పోవడం, మధ్యప్రదేశ్‌లో అందుతుందనుకున్న అధికారం అందకపోవడం కాంగ్రెస్‌కే కాదు 26 పార్టీలతో కూడిన “ఇండియా” ఐక్య సంఘటనకు కూడా పెద్ద విఘాతమే. మధ్యప్రదేశ్ ఎన్నికలలో సీట్ల పంపిణీ విషయంలో కాంగ్రెస్‌కు సమాజ్‌వాదీ పార్టీ మధ్య తలెత్తిన వివాదాలు “ఇండియా” ఐక్య సంఘటన సమైక్యంగా ఉండగలుగుతుందా అన్న అనుమానాలకు అవకాశం ఇచ్చాయి. ఇటీవల అయిదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో “ఇండియా” భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల పంపిణీ ఒప్పందం ఏమీ లేదు. నిజానికి తెలంగాణలో మినహా రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో ప్రధానమైన పోటీ కాంగ్రెస్‌కు బీజేపీ మధ్యే ఉంది. ఈ రాష్ట్రాలలో మిగతా “ఇండియా” భాగస్వామ్య పక్షాల పాత్ర నామమాత్రమైందే. “ఇండియా” ఐక్య సంఘటన ప్రధాన లక్ష్యం 2024 లోకసభ ఎన్నికలలో కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే అయితే ఆ ఐక్యసంఘటన అడుగు ముందుకేయాలి. అయిదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల కారణంగా “ఇండియా” ఐక్య సంఘటన నాల్గవ సమావేశం వాయిదా పడుతూ వచ్చింది. శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్ తలమునకలై ఉన్నందువల్ల ఈ సమావేశం వాయిదా పడుతూ వచ్చిందన్నది అసలు వాస్తవం కాకపోవచ్చు. శాసనసభ ఎన్నికల ఫలితాలు డిసెంబర్ మూడున వెలువడ్డాయి. మిజోరం ఫలితాలు మాత్రం ఒక రోజు ఆలస్యంగా వచ్చాయి. తెలంగాణలో కాంగ్రెస్ గెలిచినా రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ లో కాంగ్రెస్ ఓటమి మొత్తం “ఇండియా” కూటమినే నిరుత్సాహ పరిచింది. మొదట డిసెంబర్ ఆరున ఢిల్లీలో “ఇండియా” సమావేశం నిర్వహించాలనుకున్నారు. కానీ ఆ సమాచారమే భాగస్వామ్య పక్షాలకు సరిగ్గా అందలేదంటున్నారు. తృణమూల్ కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీ, జనతాదళ్ (యునైటెడ్) ఈ సమావేశానికి హాజరు కాకూడదని నిర్ణయించాయి. దీనితో “ఇండియా” కూటమి భవిష్యత్తు మీదే నీలినీడలుకమ్మాయి. ఆ తరవాత ఈ నెల 17న “ఇండియా” నాయకుల సమావేశం జరుగుతుందనుకున్నారు. అదీ వాయిదా పడింది. ఇవన్నీ “ఇండియా” కూటమిపై అనుమానాలకు తావిచ్చాయి. వీటన్నింటనిబట్టి “ఇండియా” కూటమి లక్ష్యం ఎంత గొప్పదైనా ఆచరణ, సంసిద్ధత ప్రశ్నార్థకంగా తయారయ్యాయి. మూడు రాష్ట్రాలలో విజయ గర్వం మోదీ నాయకత్వంలోని బీజేపీలో నూతనోత్సాహం కలిగించిన సమయంలో “ఇండియా” వెనుకపట్టు పట్టోందన్న భావన కలిగింది. గత ఏడేళ్లుగా యోగీ ఆదిత్యనాథ్ నాయకత్వంలో ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ పటిష్ఠంగా ఉంది. అక్కడ ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తలు ఎన్నికల సన్నాహాల్లో నిమగ్నమై ఉన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని 80 లోకసభ స్థానాలు చాలా కీలకమైనవి. ప్రధాన ప్రతిపక్షమైన అఖిలేశ్ యాదవ్ నాయకత్వంలోని సమాజ్‌వాదీ శక్తియుక్తుల్ని కూడదీసుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ చాలా బలహీనంగా ఉంది. ప్రియాంక గాంధీ ఉత్తరప్రదేశ్‌లో అదే పనిగా పర్యటిస్తున్నారు. ఆమె నిర్వహిస్తున్న సమావేశాలన్నీ మోదీమీద దుమ్మెత్తి పోయడానికి ఉపకరిస్తున్నాయే తప్ప కాంగ్రెస్‌కు నిర్దిష్ట రూపం ఇవ్వడం లేదు. కుల సమీకరణల్లో బీజేపీ ఆరితేరిపోయింది. యోగీ అధికారంలోకి వచ్చిన తరవాత సమాజ్ వాది పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ నుంచి అనేక మంది దళిత నాయకులు బీజేపీకి మద్దతుదార్లుగా మారిపోయారు. ఈ స్థితిలో “ఇండియా” దృష్టితో చూస్తే రెండు సానుకూల పరిణామాలు కనిపిస్తున్నాయి. ప్రధానమంత్రి మోదీ ప్రాతినిధ్యం వహించే వారణాసి నుంచే ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని నితీశ్ కుమార్ ఆలోచిస్తున్నారు. మరో వేపు అఖిలేశ్ యాదవ్ అప్రమత్తమయ్యారు. యాదవుల మద్దతు నిలబెట్టుకోవడంతో పాటు వెనుకబడిన, దళిత, అల్పసంఖ్యాక వర్గాల వారి మద్దతు సంపాదించడానికి ఆయన ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయినా సమాజ్ వాదీ పార్టీలో యాదవుల పెత్తనం కారణంగా ఈ ప్రయత్నాలు ఎంతమేరకు ఫలిస్తాయో చెప్పలేం. సమాజ్ వాదీ పార్టీతో పాటు బీజేపీ కూడా తమను ఉత్సవ విగ్రహాల్లా వాడుకోవడం మినహా ఆ పార్టీల వల్ల తమకు ఒరిగిందేమీ లేదన్న భావన దళితుల్లో గూడు కట్టుకుంది. అదెలా ఉన్నా వచ్చే 20 నుంచి కాంగ్రెస్ యు.పి.జోడో యాత్ర నిర్వహించాలని సంకల్పించడం రెండవ సానుకూలాంశం. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు ఇది కొనసాగింపే. భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ రాజకీయాలలో పరిణతి చెందడానికి బాగానే ఉపకరించింది. కానీ ఆ యాత్రలోరేగిన పాదధూళి పరిమళం అలాగే కొనసాగుతుందను కోవడానికి వీలు లేదు. యు.పి. జోడో యాత్రలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖడ్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎటూ పాల్గొంటారు. ఇది ముఖ్యంగా కాంగ్రెస్ వ్యవహారం అయినప్పటికీ అఖిలేశ్ యాదవ్, నితీశ్ కుమార్, తేజస్వీ యాదవ్ కూడా పాల్గొననుండడం మంచి పరిణామమే. ఈ సమైక్యత మూడు రాష్ట్రాలలో ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకోవడానికి కాంగ్రెస్ కు మంచి అవకాశం ఇస్తుంది. సమాజ్ వాదీ పార్టీ, బి.ఎస్.పి.తో పాటు కాంగ్రెస్ కూడా ముస్లింల మద్దతు సంపా దించడానికి ప్రయత్నిస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లో తలెత్తిన వివాదాలవల్ల అఖిలేశ్ కాంగ్రెస్‌ను ద్రోహులు అనడంతో ముస్లింలు దిక్కు తోచని స్థితిలో పడిపోయారు. సమాజ్ వాది పార్టీ వ్యవస్థాపకులైన ఆజంఖాన్ విషయంలో అఖిలేశ్ వైఖరి కూడా ముస్లింలను కలవరపరుస్తోంది. బి.ఎస్.పి. నాయకురాలు మాయావతి చాలా కాలం నుంచి రాజకీయాలపై నిరాసక్తంగా ఉన్నారు. దీనితో ఇదివరకు ఆమెకు మద్దతిచ్చిన ముస్లింలు నిరాశకు గురయ్యారు. యు.పి.జోడో యాత్రను కాంగ్రెస్ విశాల ప్రాతిపదికపై నిర్వహిస్తే దళితుల, ముస్లింల మద్దతు సంపాదించడానికి అవకాశంఉంటుంది. నితీశ్ సామాజిక వర్గం చాలా చిన్నదే కావచ్చు కానీ ఆయన రాజకీయ కుశలత అపారమైంది. “ఇండియా” కూటమిని సమైక్యంగా ఉంచడంలో ఆయన నిర్ణాయక పాత్ర పోషించగలరు. కొన్ని ప్రాంతాలకే పరిమితమైన పార్టీలను చిన్నచూపు చూసే వైఖరి కాంగ్రెస్ వదిలితే “ఇండియా” ఐక్య సంఘటన బలపడుతుంది. ఈ ఐక్య సంఘటనను బలోపేతం చేయగలిగితే లక్ష్య సాధనకుమార్గాలు కనిపిస్తాయి. బీజేపీని ఓడించడానికి నిర్దిష్ట సైద్ధాంతిక దృక్పథం అన్నింటికన్నా ముఖ్యం. ముస్లింలకు అనుకూలంగా మాట్లాడితే ఎక్కడ హిందువుల ఓట్లు కోల్పోతామేమోనన్న భయం కాంగ్రెస్‌ను, ఆమ్‌ఆద్మీ పార్టీనీ పీడిస్తోంది. అందుకే కాంగ్రెస్ హిందూ అనుకూల రాగాలు ఎత్తుకుంటోంది. ఆమ్ ఆద్మీ పార్టీ అదే పనిలో ఉంది. హిందువుల ఓట్లు పోకుండా చూసుకోవడానికి హిందుత్వ రాజకీయాలను ఆశ్రయించకూడదన్న స్పృహ ప్రధానంగా కాంగ్రెస్‌కు ఉంటేనే ఫలితం ఉంటుంది. సమాజ్ వాదీ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ తమ ప్రభావాన్ని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలన్న ఆతృతలో “ఇండియా” ఐక్య సంఘటనను బలహీనపరిచే మార్గం ఎన్నుకోకుండా ఉండగలగాలి. చంద్రశేఖర్ ఆజాద్ నాయకత్వంలోని భీమ్ ఆర్మీ మద్దతూ అవసరమే. ముఖ్యంగా ఈ ఐక్య సంఘటన విద్వేష రాజకీయాలను ఓడించగలదన్న నమ్మకం జనానికి కలిగించగలగాలి. దానికైనా సవ్యమైన సిద్ధాంత బలిమి తప్పని సరి.

సోమేపల్లి సాహిత్యసేవ ఎనలేనిది



డి.సోమసుందర్

మంచిమనిషిగా, మానవతా వాదిగా, ప్రగతిశీల భావాలు కలిగిన మంచి కవిగా, నీతీ నిజాయితీలతో ఉద్యోగాన్ని నిర్వహించిన ఉత్తమ అధికారిగా సోమేపల్లి వెంకట సుబ్బయ్య చిరకాలం గుర్తుండి పోతారు. ప్రముఖ కవి, విశ్రాంత రెవెన్యూ అధికారి సోమేపల్లి వెంకట సుబ్బయ్య డిసెంబర్ 14 వ తేదీ రాత్రి గుంటూరులో కన్నుమూశారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షుడు అయిన సోమేపల్లి ప్రముఖ సాహితీవేత్త, అభ్యుదయ రచయితల సంఘం (అరసం)కు సన్నిహితుడు. వారికీ నాకూ సుమారు మూడున్నర దశాబ్దాల పరిచయం ఉంది. సోమేపల్లి స్వగ్రామం ప్రకాశం జిల్లా యద్దనపూడి మండలం గన్నవరం. ఆయన ఆంధ్రజ్యోతి దినపత్రికలో సబ్ ఎడిటర్‌గా జీవితాన్ని ప్రారంభించారు. ఆ తరవాత గ్రూప్ 2 పరీక్షల్లో ఉత్తీర్ణులై మండల రెవెన్యూ అధికారిగా నియమితులయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు ఎమ్మార్వోగా వచ్చినపుడు వారితో నాకు తొలి పరిచయం అయ్యింది. ఆ తర్వాత ఆయన తాడేపల్లిగూడెం ఎమ్మార్వోగా , తణుకు ఎమ్మార్వోగా పనిచేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో పుష్కరకాలంపాటు ఉద్యోగం చేశారు. తాడేపల్లిగూడెంలోనే మకాం ఉండేవారు. ఆయనకు సతీమణి, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు.

సోమేపల్లి కవిగా సుప్రసిద్ధులు. నానీల ప్రక్రియలో రాణించారు. వారివి చల్ల కవ్వం, తొలకరి చినుకులు, లోయలో మనిషి, వంటి కవితా సంకలనాలు ప్రచురణ అయ్యాయి. తాడేపల్లిగూడెంలో సుప్రసిద్ధ సాహితీ సంస్థ తెలుగు సాహితీ సమాఖ్య అధ్యక్షునిగా ఎన్నో సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారు. గుంటూరుజిల్లా రచయితలసంఘం అధ్యక్షునిగా, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షునిగా సోమేపల్లి ఎన్నో సాహితీ కార్యక్రమాలు నిర్వహించి ఆయా సంస్థలకు గుర్తింపు తెచ్చారు. ఏపీయూడబ్ల్యూజే స్వర్ణోత్సవాల కార్యక్రమాలు 2007-08 సంవత్సరంలో ఏడాది పాటు జరిగిన సందర్భంగా యూనియన్ తరపున మీడియా ప్రధాన అంశంగా రాష్ట్రస్థాయి కవితా పోటీలు నిర్వహించాం. వారు ఎంపిక చేసిన కవితలతో “కవి మాధ్యమం” కవితా సంకలనాన్ని యూనియన్ ప్రచురించింది. సోమేపల్లితో నా అనుభవాలు: దేశంలో ఓటర్లకు ఫోటో గుర్తింపు కార్డులు ప్రవేశపెట్టే ముందు పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నియోజకవర్గాల్లో తాడేపల్లిగూడెం ఒకటి. ఫోటోలు తీయించుకోవాలని కోరుతూ మొత్తం ఓటర్లకు వ్యక్తిగత నోటీసులు ఇవ్వాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. సుమారు లక్షా అరవై వేలమంది ఓటర్లకు నోటీసులు ఇవ్వాల్సి ఉంది. అయితే అందుకు సరిపడా రెవెన్యూ సిబ్బంది లేరు. ఎమ్మార్వో వెంకట సుబ్బయ్య మాటల సందర్భంలో ఈవిషయం నాకు చెప్పారు. ఎన్నికల సంస్కరణల్లో ఓటరు గుర్తింపుకార్డు చాలా ముఖ్యమని నాకు అప్పటికే ఒక గట్టి అభిప్రాయం ఉంది. దానికి సహకరించాలని భావించాను. దాంతో నా బావమరిది పైబోయిన వెంకట్రామ్ సహా పదిమంది కుర్రాళ్లని తీసుకువెళ్ళి పదిరోజులపాటు ప్రతిరోజు రాత్రి ఏడుగంటల నుంచి అర్ధరాత్రి పన్నెండు గంటల వరకూ ఎమ్మార్వో ఆఫీస్‌లో కూచుని ఓటర్లకు నోటీసులు రాసేపనిలో సాయం చేశాం. మా బృందం దాదాపు 60 వేల నోటీసులు రాసింది. మాతోపాటు ఎమ్మార్వో వెంకట సుబ్బయ్య ప్రతిరాత్రీ వచ్చి కూర్చునేవారు. తొలుత పనిని చూసి భయపడ్డ రెవెన్యూ సిబ్బంది మా రాకతో ఉత్సాహపడ్డారు. అందరం కలిసి ఒక పట్టు పట్టాం. దాంతో ఆ ప్రాజెక్ట్ విజయవంతం అయ్యింది. గాంధీజీ 125 వ జయంతి ఉత్సవాలు తాడేపల్లిగూడెంలో దాదాపు 75 రోజులపాటు జరిగాయి. 75 రోజుల్లో 125 కార్యక్రమాలు జరిగాయి. దాదాపు అన్ని కార్యక్రమాలకు సోమేపల్లి, నేనూ హాజరయ్యాం. తొలిరోజుల్లో ఆయన క్లుప్తంగా మాట్లాడేవారు. ఆ తర్వాత తర్వాత మంచివక్తగా రూపొందారు. గాంధీజీ 125 వ జయంతి పేరు చెప్పి నేను వక్తగా మారాను అని ఆయన చమత్కరించేవారు. పల్స్ పోలియో తొలిదశ కార్యక్రమం సందర్భంగా ప్రజల్ని ఒప్పించి, పిల్లల్ని పల్స్ పోలియో కేంద్రాలకు తెచ్చేందుకు వలంటీర్ల అవసరం వచ్చింది. మా తాడేపల్లి గూడెంలో సినీ హీరోల అభిమాన సంఘాలు చాలా ఉండేవి. సినిమా రిలీజు ఉత్సవాలు, అర్ధశత, శత దినోత్సవాలు వంటి సినీ సంబంధిత కార్యక్రమాలు చేసేవారు. కొన్ని సేవా కార్యక్రమాలుకూడా చేస్తుండేవారు. పాత్రికేయ మిత్రులు వానపల్లి సుబ్బారావుకి, నాకూ ఆయా సంఘాలతో సాన్నిహిత్యం ఉండేది. ఎమ్మార్వో అభ్యర్థనతో దాదాపు 130 మంది సినీ అభిమాన సంఘాల సమాఖ్య సభ్యులను పల్స్ పోలియో కార్యక్రమానికి వలంటీర్లుగా సమీకరించాం. నాలుగైదుఏళ్లు సినీఅభిమానులు పల్స్ పోలియో కార్యక్రమానికి వలంటీర్లుగా పనిచేశారు. తల్లి తండ్రులను ఒప్పించడంలో వారు చక్కటి కృషి చేశారు. వారిని ఉత్సాహ పరచడానికి మేం పిలిచిన ప్రతిసారి వెంకటసుబ్బయ్య వచ్చేవారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని ఏలూరు కాల్వగట్ల ఆక్రమణలు తొలగించినపుడు అక్కడ నివసిస్తున్న పేదలకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇవ్వాలని కమ్యూనిస్టుపార్టీ గట్టిగా పోరాడింది. దానికి స్థానిక సీపీఐ కౌన్సిలర్ పూడి సుబ్బారావు ఎంతో పట్టుదలతో పోరాడారు. పేదలకు కాగితాల పనులు చేస్తూ నేను సహకరిస్తూ ఉండేవాడిని. పేదలకు న్యాయంచేయడంలో ఎమ్మార్వోగా ఆయన చేసిన కృషి ఫలించింది. కొన్ని వందల కుటుంబాలకు ఇళ్ళస్థలాలు దక్కాయి. స్థానిక ప్రజలు కృతజ్ఞతగా తమ పేటకు వెంకట సుబ్బయ్య నగర్ అని పేరు పెట్టుకున్నారు. స్థానిక రాజకీయ నేతలకు ఇష్టంలేక ప్రజలు పెట్టుకున్న బోర్డును తీసేయించారు. అయినా ఆపేరు ప్రజల నోళ్లలో స్థిరపడిపోయింది. స్థానికుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు వంటి వాటిలో వారి చిరునామా ఇప్పటికీ వెంకట సుబ్బయ్య నగర్ అనే కొనసాగుతోంది. పట్టణంలో కూడా కొన్ని ఆక్రమణలు తొలగించిన సందర్భంలో వారికి ఇళ్లస్థలాలు వచ్చేటట్లు ఆయనా, నేనూ ప్రయత్నం చేశాం. ఆయన పేపర్ వర్క్ పూర్తి చేశారు. ఆ తర్వాత వచ్చిన ఎమ్మార్వో సహకారంతో 11 మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించగలిగాం. ఆపని పూర్తయ్యిందా అని వెంకటసుబ్బయ్య కలిసినప్పుడల్లా అడుగుతూ ఉండేవారు. ఆయన బదిలీ అయ్యాక గుడివాడ, నరసాపురం, గుంటూరు ఆర్డీవోగా, పులిచింతల భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, కొంతకాలం జడ్పీ సీఈవో గా పనిచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం నరసరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయలు కార్యాలయంలో సహాయకునిగా చేరారు. ఈ మధ్య ఆరోగ్యం బాగుండక ఇంటివద్దనే ఉంటున్నారు.

సీనియర్ పాత్రికేయుడు

అవధుల్లేని అసత్య ప్రచారం

ఆర్వీ రామారావ్

కశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే 370వ అధికరణాన్ని మోదీ ప్రభుత్వం 2019 ఆగస్టు 5న రద్దు చేయడం సబబేనని సుప్రీంకోర్టు చెప్పిన తరవాత కూడా కశ్మీర్ వార్తల్లోంచి తెరమరుగయ్యేట్టు లేదు. అలాగే కశ్మీర్ సమస్యకు మూలకారకుడు నెహ్రూ అన్న బీజేపీ వితండవాదానికీ అంతం లేదు. చరిత్ర తెలుసుకోవడానికి ఇష్టపడని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటు వేదిక మీంచే పాక్ ఆక్రమిత కశ్మీర్ కూడా నెహ్రూ పుణ్యమేనని అసత్య ప్రచారం కొనసాగిస్తున్నారు. మరో రెండు రోజులు యుద్ధం కొనసాగించి ఉంటే ఆక్రమిత కశ్మీర్ అన్న ఊసే ఉండేది కాదని, మొత్తం కశ్మీర్ మన అధీనంలో ఉండేదని షా వాదిస్తున్నారు. రాజా హరిసింగ్ భారత్ యూనియన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం పాక్ ఆక్రమిత కశ్మీర్, గిల్గిట్, బాల్టిస్థాన్ కూడా మనకే చెందాలి. కశ్మీర్ ముస్లింల జనాభా అధికంగా ఉన్న ప్రాంతం. భారత యూనియన్‌లో విలీనం కాక ముందు హిందూ రాజైన రాజా హరిసింగ్ అధీనంలో ఉన్న స్వతంత్ర సంస్థానం. నిజానికి అప్పుడు కశ్మీర్ వేరే దేశం కిందే లెక్క. 1947 ఆగస్టు 15న దేశం స్వతంత్రం అయినప్పుడు భారత, పాకిస్థాన్ దేశాలకే కాక హరిసింగ్ అధీనంలో ఉన్న కశ్మీర్‌కు కూడా స్వాతంత్ర్యం వచ్చింది. దేశం స్వతంత్రం అయ్యే నాటికి బ్రిటిష్ ఏలుబడిలో ఉన్నది కేవలం తొమ్మిది ప్రావిన్సులు (రాష్ట్రాలు), పది చిన్న ప్రావిన్సులు మాత్రమే. ఇవి కాక 566 సంస్థానాలు ఉండేవి. సంస్థానాల్లో బ్రిటిష్ ప్రభుత్వం లేదు. కొన్ని ప్రభుత్వాలకు బ్రిటిష్ అండ ఉండి ఉండవచ్చు. లేదా ఆ సంస్థానాలు బ్రిటిష్ అండన ఉండి ఉండవచ్చు. చాలా సంస్థానాల భూభాగాలు చాలా చిన్నవే. ఇవన్నీ 1947 ఆగస్టు 15 నాటికి భారత యూనియన్‌లో విలీనం అయిపోయాయి. కశ్మీర్, జూనాగఢ్, ట్రావన్‌కోర్ కొచ్చిన్, హైదరాబాద్ సంస్థానాల విషయంలో మాత్రం పేచీ ఉండేది. ఈ మూడూ ఆ తరవాత భిన్న పద్ధతుల్లో భారత యూనియన్‌లో విలీనం అయ్యాయి.

భారత యూనియన్‌లో విలీనం కావడానికి రాజా హరిసింగ్ ససేమిరా అంగీకరించలేదు. 1947 అక్టోబర్ 21న పాకిస్థాన్ దాడి మొదలైంది. ప్రస్తుతం పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతాన్నే కాక పూంఛ్, లేహ్, లద్దాఖ్, కశ్మీర్ ఉత్తర భాగాలు కూడా ఈ దాడికి గురయ్యాయి. ఈ దాడిని ఎదుర్కొనే శక్తి రాజా హరి సింగ్ సేనలకు లేదు. ఈ దాడికి భయపడి రాజా హరిసింగ్ భారత సైన్యాలను పంపించాలని విజ్ఞప్తి చేశారు. సాంకేతికంగా కశ్మీర్ వేరే రాజ్యం కింద లెక్క కనక భారత సైన్యాలను పంపే పరిస్థితి లేదు. అందుకని జవహర్ లాల్ నెహ్రూ భారత యూనియన్‌లో విలీనమైతే ఆదుకుంటామని చెప్పారు. విధిలేక రాజా హరి సింగ్ విలీన ఒప్పందంపై సంతకం చేశారు. ప్రస్తుతం పాక్ ఆక్రమిత కశ్మీర్ అనుకుంటున్న ప్రాంతాలను మినహాయిస్తే ఇతర ప్రాంతాలను భారత సేనలు విముక్తం చేశాయి. హరిసింగ్ తన రాజ్యాన్ని విలీనం చేసినందువల్ల మొత్తం కశ్మీర్ భారత్‌లో భాగమే. ఆ మాటకు వస్తే గిల్గిట్, బాల్టిస్థాన్ కూడా అందులో భాగమే. గిల్గిట్, బాల్టిస్థాన్ బ్రిటిష్ ఆజమాయిషీలో ఉండేవి. ఆ రకంగా చూసినా అవీ కశ్మీర్‌లో భాగమే. ఈ చరిత్ర అంతా తవ్వుకోవడం మన ఆకాంక్షలకు అనుగుణంగా వ్యాఖ్యానించడం బాగానే ఉంటుంది. అయితే ఆనాడు వాస్తవ పరిస్థితులు ఏమిటో గమనిస్తే మరో రెండు రోజులు యుద్ధం కొనసాగించడానికి నెహ్రూ అనుమతించి ఉంటే పాక్ ఆక్రమిత కశ్మీర్ అనేదే ఉండేది కాదన్న అమిత్ షా వాదనను వాస్తవ పరిస్థితులకు అన్వయించి చూడాలి. రాజా హరిసింగ్ స్వాతంత్ర్యం వచ్చే నాటికే కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేసి ఉంటే పాక్ ఆక్రమిత కశ్మీర్ ఉండేది కాదన్నది అసలు వాస్తవం. అంటే ఈ సమస్యకు మూలకారణం రాజా హరి సింగ్ మాత్రమే.

పాక్ దుండగులను పారదోలగలిగినంత దూరం పారదోలగలిగాం. అప్పటికి మన సైన్యానికి ఉన్న శక్తీ తక్కువే. 1948 డిసెంబర్ 31న కాల్పుల విరమణ

ప్రకటించాం. ఆ నాటికి మనం స్వాధీనం చేసుకున్న ప్రాంతాలు ఇప్పటికీ మన అధీనంలో ఉన్నాయి. మిగతా ప్రాంతాలు పాక్ ఆక్రమిత కశ్మీర్‌గా మిగిలిపోయాయి. యుద్ధం విరమించడానికి నిర్దిష్ట కారణాలున్నాయి. జమ్మూ-కశ్మీర్, పూంచ్, రాజౌరి, హిమాచల్‌లోని కొన్ని ప్రాంతాలను కలిపి స్వతంత్ర రాజ్యంగా లేదా ఆజాద్ డోగ్రిస్థాన్ గా కొనసాగించాలన్న అత్యాశతోనే హరి సింగ్ విలీనానికి అంగీకరించలేదు. మరోవేపు హరి సింగ్ పాకిస్థాన్‌తో యథాతథ ఒప్పందం కుదుర్చుకున్నాడు. అదే ప్రతిపాదనను నెహ్రూ తిరస్కరించారు. కశ్మీర్‌ను భారత యూనియన్‌లో విలీనం చేయాలని నెహ్రూ హరిసింగ్‌ను ఒత్తిడి చేశారు. మహాత్మా గాంధీ కూడా కశ్మీర్‌లో పర్యటించి ఈ ప్రయత్నమే చేశారు. గాంధీ హరిసింగ్‌ను కలుసుకున్నారు తప్ప ఆయన ఆతిథ్యం స్వీకరించలేదు. షేక్ అబ్దుల్లా ఇంటికి మాత్రం వెళ్లారు. మౌంట్ బాటెన్ సైతం హరి సింగ్ ను ఒప్పించడానికి కృషి చేశారు. ఇంకా విచిత్రం ఏంటంటే సర్దార్ పటేల్ కశ్మీర్ విలీనంపై ఆసక్తి చూపలేదు. పటేల్ కార్యదర్శి వీపీ మీనన్ రాసిన “ఇంటిగ్రేషన్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్” లో ఈ మాటే రాశారు. భారత యూనియన్‌లో కశ్మీర్ అంతర్భాగం కావాలని ఆనాడు కోరుకున్న వ్యక్తి నెహ్రూ ఒక్కరే. ఆయనకు షేక్ అబ్దుల్లా మద్దతిచ్చారు. అప్పటికే ఆర్.ఎస్.ఎస్. కశ్మీర్‌లో పనిచేసేది. ఆ సంస్థ రాజా హరిసింగ్‌ను సమర్థించేది అన్న వాస్తవాన్ని వాటంగా విస్మరిస్తున్నారు.

సర్దార్ పటేల్ ఇతరులకు రాసిన ఉత్తరాలు, ఇతరులు పటేల్‌కు రాసిన ఉత్తరాలు పది సంపుటాలుగా వెలువడ్డాయి. హరి సింగ్‌ను ఒప్పించడానికి తాను చేసిన ప్రయత్నం ఎలా విఫలమైందో గోపాల్ స్వామి అయ్యంగార్ ఉక్కు మనిషి పటేల్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. “నేను ఆ మూర్ఖుడిని (హరి సింగ్) ఒప్పించలేకపోయాను. మరింత ఒత్తిడి చేయడానికి నాకు అధికారాలు లేవు. ఒప్పించడానికి నేను చేసిన ప్రయత్నం విఫలమైంది” అని ఆ లేఖలో రాశారు. ఈ మాటలు పటేల్ ఉత్తర ప్రత్యుత్తరాల మొదటి సంపుటంలోనే కనిపిస్తాయి. ఈ లేఖ 1947 డిసెంబర్ 30న రాశారు. పాకిస్థాన్ సేనలను సంపూర్ణంగా ఎందుకు తరిమేయలేక పోయామన్నది అసలు ప్రశ్న. నెహ్రూ కాల్పుల విరమణ ప్రకటించడం మాత్రం కారణం కాదు. కాల్పుల విరమణ కూడా నెహ్రూ ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం కాదు. దాడి జరిగింది అక్టోబర్‌లో. అప్పటికే ఆ ప్రాంతంలో చలి ఎక్కువ. డిసెంబర్‌లో మరీ ఎముకలు కొరికే చలి ఉంటుంది. మంచు పేరుకు పోయి ఉంటుంది. పైగా పాకిస్థాన్ దాడి చేస్తున్నది ఎత్తయిన ప్రాంతం నుంచి. మనం దిగువ నుంచి పోరాడుతున్నాం. దీర్ఘకాలం పోరాటం కొనసాగించలేమని పటేల్ అన్నారు. కార్గిల్ యుద్ధాన్ని చూసినా ఈ విషయం అర్థం అవుతుంది. కార్గిల్‌లో మనం విజయం సాధించిన మాట నిజమే కాని పాకిస్థాన్ సేనలను లొంగ దీయడానికి మన సైనికులు భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. 1990 లోనే ఇలాంటి పరిస్థితి ఉంటే స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో మన సైనిక శక్తి ఎంత బలహీనమైందో అర్థం అవుతుంది. పాకిస్థాన్‌కు మనకన్నా బలమైన సైన్యం ఉందని కాదు. యుద్ధరంగం వారికి అనుకూలంగాఉంది. హరి సింగ్‌కు ఇచ్చిన హామీ ప్రకారం సైనికులను తరలించడానికి మన దగ్గర తగిన విమానాలు కూడా లేవు. ప్రయాణికుల కోసం వాడే డకోటా విమానాల్లో సైనికులను తరలించాం. అప్పటికే పాకిస్థాన్ కశ్మీర్‌కు విద్యుత్తు లేకుండా చేసింది. మన విమానాలు దిగడానికి సరిపడినంత వెలుతురులేదు. షేక్ అబ్దుల్లా, బక్షీ గులాం మహమ్మద్ లాంటి వారు టైర్లు కాల్చి వెలుతురు వచ్చేట్టు చేశారు. ఆ వెలుగులోనే మన విమానాలు దిగాయి. గడ్డ కట్టుకుపోయే చలిలో పోరాడడానికి తగిన శిక్షణ కూడా మన సేనలకు లేదు.

1948 జూన్ నాలుగున గోపాల స్వామి అయ్యంగార్‌కు రాసిన లేఖలో “మన సైన్యం పరిస్థితి కూడా అంత బాగా లేదు. మన సైనిక వనరులు తరగి పోతున్నాయి. ఈ పోరాటం ఎంత కాలం కొనసాగించాలి? పరిస్థితి అంతుపట్టకుండా ఉంది” అని పటేల్ రాశారు. 1948 డిసెంబర్‌లో కాల్పుల విరమణ ప్రకటించాం. అప్పటికే అక్కడ ఎముకలు కొరికే చలి. యుద్ధం చేయడం దాదాపు అసాధ్యం. మరో అంశం ఇంకా విచిత్రం అయింది. 1848 స్వాతంత్ర్య వేడుకల సమయంలో హరి సింగ్ అక్కడ లేరు. జమ్మూకు మకాం మార్చారు. పటేల్‌కు అప్పటికే గుండెపోటు వచ్చినందువల్ల డెహ్రాడూన్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. నెహ్రూ మాత్రం శ్రీనగర్ వెళ్లారు. హరి సింగ్ జమ్మూ, ముంబై మధ్య తిరిగారు తప్ప ఆ తరవాత ఎన్నడూ శ్రీనగర్ వెళ్లలేదు. కానీ మన సైనికుల వీరోచిత పోరాటంవల్ల లేహ్, లద్దాఖ్, పూంఛ్, రాజోరీ మన అధీనంలోకి వచ్చాయి. కాల్పుల విరమణ నెహ్రూ ఒక్కడి నిర్ణయం కాదు. సర్దార్ పటేల్, సేనాధిపతితో కలిసే ఆ నిర్ణయం తీసుకున్నారు. అప్పుడు కాల్పుల విరమణ రేఖగా ఉన్నదే తరవాత 1972 నాటి సిమ్లా ఒప్పందంవల్ల వాస్తవాధీన రేఖగా మారింది. దీన్నే శాశ్వత సరిహద్దుగా మారుస్తూ ఒప్పందం చేసుకోవాలని వాజపేయి ప్రభుత్వం అనుకుంది. కశ్మీర్ వ్యవహారాన్ని ఐక్యరాజ్యసమితికి తీసుకెళ్లడాన్ని సర్దార్ పటేల్ మాత్రమే కాదు, అప్పుడు నెహ్రూ మంత్రివర్గంలో ఉన్న హిందూ మహాసభ నాయకుడు శ్యామా ప్రసాద్ కూడా వ్యతిరేకించలేదు. ఇరుగుపొరుగుతో గొడవవస్తే కోర్టుకు వెళ్తాం కదా. ఒక రకంగా ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ కోర్టు లాంటిదే. ఇందులో తప్పేమిటో? నిజానికి ఐక్యరాజ్యసమితికి వెళ్లడంవల్ల మనకు మేలే జరిగింది. కాల్పుల విరమణలో భాగంగా పాకిస్థాన్ తన సేనలను సంపూర్ణంగా ఉపసంహరించాలనీ, భారత్ అవసరమైనన్ని సేనలనే ఉంచి మిగతా సేనలను వెనక్కు పిలిపించుకోవాలని ఐక్యరాజ్యసమితి షరతు విధించింది. ఆ తరవాతే జమ్మూ-కశ్మీర్‌లో జనాభిప్రాయ సేకరణ నిర్వహించాలని చెప్పింది. పాక్ తన సేనలను ఉపసంహరించనందు వల్ల ప్రజాభిప్రాయ సేకరణ సాధ్యం కాలేదు. పైగా అమెరికా పర్యవేక్షణలో జనాభిప్రాయ సేకరణను నెహ్రూ సమ్మతించలేదు. వర్ధమాన దేశాల నాయకులలో ఒకరి పర్యవేక్షణలో ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని నెహ్రూ పట్టుబట్టారు. సిమ్లా ఒప్పందంతో ఐక్యరాజ్య సమితికి నివేదించడం అనే వ్యవహారమే ప్రస్తావనలో లేకుండా పోయిందిగా! అందువల్ల ఐక్యరాజ్య సమితికి వెళ్లడంవల్ల మనకు జరిగిన నష్టమేమీలేదు. కనీసం అశోక్ కుమార్ పాండే రాసిన “కశ్మీర్ నామా” లాంటి గ్రంథాలు చదవగలిగితే అమిత్ షా లాంటి వారికి నిజం తెలిసేది. కానీ ఆయనకు నిజంతో పని లేదుగా!

మోదీ పాలనలో మహిళా జడ్జికే భద్రత కరువు

డా॥జ్ఞాన్‌పాఠక్

కొద్ది నెలల క్రితం “నారీశక్తి వందన్” ను ఆకాశానికి ఎత్తేస్తూ ఆర్ఎస్ఎస్, బీజేపీ గుంపు ప్రచారం సాగించింది. మహిళలపై అనేక అత్యాచారాలు, దుర్మార్గాలు సాగిపోతున్నప్పటికీ పట్టించుకోని బీజేపీ ప్రభుత్వం 2023 అక్టోబరు 19న పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసుకుంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రవేశపెట్టిందే “నారీశక్తి వందన్ అధినియామ్”. 2023 నవంబరులో ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఆర్ఎస్ఎస్, బీజేపీ సమూహం ప్రతిపక్షాలు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో మహిళలు భద్రంగా లేరని ప్రతిపక్ష రాష్ట్రాల పాలకులకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను మాత్రమే తప్పుబట్టారు. 2022లో జరిగిన నేరాల నివేదిక ప్రకారం దేశంలో నేరాలు 4శాతం పెరిగాయి. ఈ విషయంలో బీజేపీ పాలిత రాష్ట్రాలలో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. ఉత్తరప్రదేశ్, హరియాణాలను ఉదాహరణగా చెప్పవచ్చును. ఉత్తరప్రదేశ్‌లో మహిళా జడ్జి తనకు న్యాయం జరగలేదని అందువల్ల గౌరవంగా మరణించడానికి అనుమతి ఇవ్వాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్‌కు ఆమె బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తన సీనియర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని అందువల్ల తనంతట తానే గౌరవంగా మరణించడానికి అనుమతివ్వాలని లేఖ రాశారు. ఒక మహిళా జడ్జికే భద్రత లేకపోతే ఈ ప్రభుత్వం ఎవరిని కాపాడుతుంది? ఆమె రాసిన లేఖలో తను పడిన ఆవేదనను తెలియజేస్తూ తనంతట తానుగా చనిపోయేందుకు దయచేసి అనుమతి ఇవ్వండంటూ విజ్ఞప్తి చేశారు. హైకోర్టులో ఫిర్యాదుల కమిటీకి 2023 జులైలో ఫిర్యాదు దరఖాస్తును అందజేశారు. అనంతరం ఈ ఆరోపణలపై దర్యాప్తునకు ఉత్తర్వు జారీ చేశారు. అయితే ఈ విచారణంతా ఒక ప్రహసనంగా, తూతూ మంత్రంగా జరిగింది.

“సామాన్య ప్రజలకు న్యాయం చేసేందుకు న్యాయ వృత్తిలో చేరిన నేను.. ఇప్పుడు అదే న్యాయం కోసం ప్రతి తలుపు తట్టాల్సి వస్తోంది. గత



కొన్ని రోజులుగా జిల్లా న్యాయమూర్తి, ఆయన అనుచరులు నాపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. నన్ను పురుగు కంటే హీనంగా చూస్తున్నారు. రాత్రి పూట జిల్లా న్యాయమూర్తిని ఒంటరిగా కలవమంటున్నారు” అని ఆ మహిళా జడ్జి తన లేఖలో పేర్కొన్నారు. “దీని గురించి ఈ ఏడాది జులైలో హైకోర్టు అంతర్గత ఫిర్యాదుల కమిటీ దృష్టికి తీసుకెళ్లాను. కానీ, ఎలాంటి ప్రయోజనం లేదు. ఈ కేసులో సాక్ష్యులు ఆ జిల్లా న్యాయమూర్తి కింద పనిచేసేవారే. తమ బాస్‌కు వ్యతిరేకంగా వారు సాక్ష్యం చెప్పగలరని నేను ఎలా నమ్మగలను? అందుకే దర్యాప్తు పూర్తయ్యేంత వరకు ఆ న్యాయమూర్తిని మరో చోటుకు బదిలీ చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశా. కానీ, సెకన్ల వ్యవధిలో నా అభ్యర్థనను కొట్టివేశారు. గత ఏడాదిన్నరగా నేనో జీవచ్ఛవంలా బతుకుతున్నా. నేను బతికుండి ప్రయోజనం లేదు. గౌరవప్రదంగా చనిపోయేందుకు నాకు అనుమతినివ్వండి” అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన ఈ లేఖ తన దృష్టికి రావడంతో సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ చర్యలు చేపట్టారు. దీనిపై తక్షణమే తనకు నివేదిక కావాలని సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్ అతుల్ ఎం కుర్హేకర్‌ను ఆదేశించారు. దీంతో ఆ మహిళా న్యాయమూర్తి ఫిర్యాదు, దానిపై విచారణకు సంబంధించిన మొత్తం వివరాలను సమర్పించాలని అలహాబాద్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు కుర్హేకర్ లేఖ రాశారు.ఇది ఒక్క ఉదాహరణ మాత్రమే. దేశంలో మహిళలను ఎంత దారుణంగా చూస్తున్నారో న్యాయ వ్యవస్థ గమనించాలి. అదే సమయంలో దేశంలోని నేరాల విషయంలో అధికారిక న్యాయం ఎంత బాగా పనిచేస్తున్నదో ప్రతి ఒక్కరు గమనించాలి. మహిళలపై నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయి. 2022 లో మహిళలపై వేధింపులు జరిగినట్టు మొత్తం 4లక్షల 45వేల 256 కేసులు నమోదయ్యాయి. 2021 కంటే (4లక్షల 28వేల 278 కేసులు) 4శాతం ఎక్కువగా నమోదయ్యాయి. ఈ కేసులలో ఎక్కువగా భర్త లేదా అతని బంధువులు వేధింపులకు పాల్పడిన కేసులే. ఐపీసీ కింద నమోదైనవే. అలాగే కిడ్నాపులు, ఎత్తుకుపోయిన మహిళల కేసులు (19.2శాతం) మహిళపై దాడిచేసి అత్యాచారానికి పూనుకున్న కేసులు (18.7) రేప్ కేసులు (7.1శాతం) నమోదయ్యాయి. లక్ష మంది మహిళలకు 2021లో 64.5 శాతం కేసులు నమోదుకాగా, 2022లో 66.4 శాతం కేసులు నమోదయ్యాయి. దేశంలో జరుగుతున్న నేరాలపై ప్రధాని మోదీ ప్రభుత్వం ఎంత సీరియస్‌గా పట్టించుకుంటుందో ఈ గణాంకాలు చెబుతున్నాయి. నూతన ఆర్థిక సంవత్సరంలో ఏడు నెలలు గడిచినా కూడా నేరాల కచ్చితమైన సంఖ్య తెలియలేదు. నారీశక్తి వందన్ అధినియామ్ ప్రకటించక ముందే నేరాల సంఖ్య ఎంతో ప్రకటించి ఉండవలసింది. నారీశక్తి వందన్ ఘనత తమదేనని ప్రచారం చేసుకునే ఆర్ఎస్ఎస్, బీజేపీ దేశంలో మహిళలపై జరుగుతున్న దారుణాలను ఎందుకు పట్టించుకోవడంలేదు? ఆర్ఎస్ఎస్, బీజేపీలు పాలించే రాష్ట్రాలలో కూడా మహిళలపై అత్యాచార కేసులు భారీగా పెరుగుతున్నా పట్టించుకోకుండా వదిలేస్తున్నారు. ఎన్నికలకు ముందే నేరాల సంఖ్యను, వివరాలను ప్రకటించకుండా ఆ తరువాత ప్రకటించడంలో బీజేపీ ప్రభుత్వ బూటకం స్పష్టమవుతోంది. భారత నేర శిక్షాస్మృతి (ఐపీసీ), ప్రత్యేక, స్థానిక చట్టాల కింద మహిళలపై అత్యాచారాల నేరాలు నమోదవుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో మహిళలకు సంబంధించిన నేర కేసులు అత్యంత అధికంగా 65వేల 7వందల 43 నమోదయ్యాయి. మహారాష్ట్రలో 45వేల 331, రాజస్థాన్‌లో 45వేల 58, పశ్చిమబెంగాల్‌లో 34వేల 738, మధ్యప్రదేశ్‌లో 32వేల 765 నమోదయ్యాయి. 2022లో నేరాల రేటు లక్షకు తెలంగాణాలో 117, రాజస్థాన్‌లో 115.1, హరియాణాలో 118.7, ఆంధ్రప్రదేశ్‌లో 96.2 నమోదయ్యాయి. ఆయా రాష్ట్రాలలో నేరాల రేటు 65.4, కేంద్ర పాలిత ప్రాంతాలలో 101.8, దేశం మొత్తం మీద నేరాల రేటు 66.4 గా నమోదైంది. ఢిల్లీలో మహిళలపై అత్యాచారాల కేసులు 144.4గా నమోదయ్యాయి. కేంద్ర పాలిత ప్రాంతాలు ప్రధాని మోదీ అజమాయిషీలో ఉంటాయి. ఈ ప్రాంతాలలో అత్యంత దారుణంగా నేరాలు పెరిగాయి. ఇక్కడ జరిగిన నేరాలకు మోదీ బాధ్యత వహించాలి. శాంతి భద్రతలు రాష్ట్రాల బాధ్యత అని మోదీ ప్రచారం చేస్తున్నారు. కేవలం ఇది రాజకీయ ప్రచారమే. నేరస్థులపై తీసుకున్న చర్యలను చూద్దాం. 2022 లో చార్జిషీట్‌లు నమోదుకు సంబంధించి రాష్ట్రాలలో 75.9 శాతం ఉంది. అదే కేంద్ర పాలిత ప్రాంతాలలో 71.9 శాతం ఉంది. కేంద్రప్రభుత్వ అజమాయిషీలో ఉన్న ప్రాంతాలలో శాంతి భద్రతలు దారుణంగా ఉన్నాయని ఈ గణాంకాలు తెలుపుతున్నాయి. ఢిల్లీలో చార్జిషీటులు దాఖలు చేసిన కేసులు 72.6 శాతం ఉన్నాయి. దేశంలో మహిళలకు సంబంధించిన నేరాల రేటు చాల ఎక్కువగా ఉన్నది. మోదీ ప్రభుత్వం అన్ని రంగాలలోనే కాదు మహిళలకు భద్రత కల్పించే విషయంలోనూ విఫలమైంది.

33 దేశాలకు ఇరాన్ బంపర్ ఆఫర్

టెహ్రాన్: ఇకపై వివిధ దేశాల పౌరులు వీసా లేకుండానే ఇరాన్‌లో పర్యటించొచ్చు. విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు ఇరాన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత్, గల్ఫ్ ప్రాంతం సహా 33 దేశాల వారు వీసా అవసరంలేకుండా తమ దేశంలో పర్యటించవచ్చని ఇరాన్ ప్రకటించింది. ఇప్పటికే టర్కీ, అజర్‌బైజాన్, ఒమన్, చైనా, అర్మేనియా, లెబనాన్, సిరియా దేశాల పర్యాటకులకు వీసా నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చింది. దీంతో వీసా అవసరం లేకుండా ఇరాన్‌లో పర్యటించే అవకాశమున్న దేశాల సంఖ్య 45కి చేరింది. ఈ నిర్ణయం అంతర్జాతీయ సమాజం పట్ల ఇరాన్ వైఖరికి నిదర్శనమని ఆ దేశ పర్యాటక శాఖ మంత్రి ఎజ్జతొల్లా జర్ఘామి పేర్కొన్నారు. 'ఈ రోజు జరిగిన సమావేశంలో ఇరాన్ ప్రభుత్వం 33 దేశాల పర్యాటకులకు వీసా నిబంధనలను సడలించింది. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల పర్యాటకులను ఆకర్షించేందుకు ఇరాన్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ సమాజానికి ఇరాన్ పట్ల ఉన్న ఆలోచనా ధోరణిని ఇది మారుస్తుందని నమ్ముతున్నాం' అని జర్ఘామి తెలిపారు. ప్రస్తుతం భారత్ నుంచి దౌత్య వ్యవహారాల కోసం ఇరాన్ వెళ్లే వారికి మాత్రమే వీసా అనుమతి నుంచి మినహాయింపు ఉంది. తాజాగా పర్యాటకులను ఈ జాబితాలో చేర్చారు. గత కొద్దినెలలుగా వివిధ దేశాలు భారత పర్యాటకులకు వీసా మినహాయింపులును ఇస్తున్నాయి. శ్రీలంక, మలేషియా, థాయ్‌లాండ్, కెన్యాలు ఇప్పటికే భారత పర్యాటకులకు వీసా ఫ్రీ ఎంట్రీని కల్పించగా.. తాజాగా ఇరాన్ ఆ జాబితాలో చేరింది.

ఆహారం దొరక్క అల్లాడుతున్న పలస్తీనియన్లు

గాజా: గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధం కారణంగా అక్కడ దుర్భర స్థితి నెలకొంది. అనేక ప్రాంతాల్లో ఆహారం, నీరు అందుబాటులో లేవు. మరోపక్క ఇజ్రాయిల్ సైన్యం గాజాలో ఆపరేషన్ ఆల్ అవుట్ నిర్వహిస్తోంది. ఉత్తరం నుండి దక్షిణం వరకు బాంబు దాడులు జరుగుతున్నాయి. ఈజిప్టు మీదుగా గాజాకు మానవతా సహాయం అందుతోంది. అయితే కొన్ని ప్రాంతాలలో రోడ్డు మార్గం లేకపోవడం వల్ల పరిస్థితి దారుణంగా ఉంది. ఇక్కడ తినటానికి తిండి దొరక్క పలస్తీనా కుటుంబాలు అల్లాడుతున్నాయి. తాగునీటికి కూడా కొరత ఏర్పడింది. బలవంతంగా గాడిద మాంసాన్ని తినాల్సి వస్తోందంటే పరిస్థితిని అంచనా వేయవచ్చు. ఇజ్రాయిల్ కారణంగా పిల్లలు రొట్టె కోసం అడుక్కునేంత దారుణంగా తయారైంది. ఒక డబ్బా బీన్స్ కోసం సాధారణ ధర కన్నా 50 రెట్లు అధికంగా చెల్లించాలి. తమ కుటుంబాలను పోషించుకునేందుకు గాడిదలను వధిస్తున్నారు. హమాస్‌ను నాశనం చేయాలనే తపనతో ఇజ్రాయిల్ గాజాలో మాటలకందని విధ్వంసం సృష్టించింది. వేలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. శరణార్థి శిబిరాలపై కూడా బాంబులు విసిరారు. దాదాపు 19 వేల మంది మరణించారు. వారిలో పెద్ద సంఖ్యలో మహిళలు, పిల్లలు ఉన్నారు. ఇజ్రాయిల్ హెచ్చరిక తరువాత ఉత్తర గాజా నుండి 11 లక్షల మంది ప్రజలు దక్షిణ గాజాకు చేరుకున్నారు. దక్షిణ భాగం జనాభా రెట్టింపు అయింది. ఈ ప్రాంతాల్లోని అనేక ప్రాంతాల్లో నిరంతరం బాంబు దాడులు జరుగుతున్నాయి. ఇజ్రాయిల్ సైన్యం దాడుల కారణంగా ఉత్తర గాజాలోని చాలా ప్రాంతాలకు మానవతా సహాయం అందడం లేదు. ఉత్తర ప్రాంతంలోని ప్రజలు మునుపటి కంటే 50-100 రెట్లు ఎక్కువ చెల్లించాల్సి వస్తోందని వార్తా సంస్థ రాయిటర్స్ తెలిపింది. దుకాణాల్లో రొట్టెల కొరత ఉంది.

ప్రజలు తమ కుటుంబాలను పోషించడానికి గాడిదలను వధిస్తున్నారు. ఈజిప్ట్ ద్వారా ట్రక్కులలో మానవతా సహాయం ఏదైతే పంపబడుతుందో.. అది మొదట ఇజ్రాయిల్ సైన్యంచే తనిఖీ చేయబడుతుంది. దీంతో పరిస్థితి విషమించి ట్రక్కులను కూడా వెనక్కి తిప్పుతున్నారు. ఒక్క పాస్ మాత్రమే ఉండడంతో ట్రక్కుల రాకపోకలకు కూడా ఇబ్బందిగా ఉంది.

టర్కీ 'ఇమామ్'లను నిషేధించిన జర్మనీ

బెర్లిన్: జర్మనీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టర్కీ నుంచి శిక్షణ తీసుకున్న తర్వాత ఇమామ్‌లు జర్మనీకి రావడంపై నిషేధం విధించినట్లు ఆ దేశ హోం మంత్రిత్వశాఖ తెలిపింది. ఇప్పటివరకు ఉన్న వ్యవస్థ ప్రకారం...జర్మనీ తన మసీదులలో టర్కిష్ ఇమామ్‌లను నియమిస్తుంది. జర్మనీ క్రమంగా తన దేశంలోనే ఇమామ్‌లకు శిక్షణ ఇవ్వడం ప్రారంభిస్తుంది. కొత్త ఒప్పందం ప్రకారం డాల్హెమ్‌లో ప్రతి సంవత్సరం సుమారు 100 మంది ఇమామ్‌లకు శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ శిక్షణ టర్కీ సహాయంతో మాత్రమే నిర్వహించబడుతుంది. ఇక్కడి ముస్లింలలో ఐక్యత తీసుకురావడానికి జర్మనీ ఇలా చేస్తోంది. జర్మనీ అంతర్గత మంత్రి నాన్సీ ఫెస్సర్ మాట్లాడుతూ... మన దేశం గురించి తెలిసిన, మన భాష మాట్లాడే, మన విలువలను కాపాడే మత పెద్దలు మనకు అవసరమని అన్నారు. మన దేశంలో మౌల్వీలకు శిక్షణ ఇచ్చిన తర్వాతే ఇది సాధ్యమవుతుంది. ఈ ఇమామ్‌లు క్రమంగా సుమారు 1,000 మంది మౌల్వీలను భర్తీ చేస్తారు. ఈ 1000 మంది టర్కీలో శిక్షణ పొందిన తర్వాత బెర్లిన్ వెళ్లారు. జర్మనీలో దాదాపు 55 లక్షల మంది ముస్లింలు నివసిస్తున్నారు. ఇది జర్మనీ మొత్తం జనాభాలో దాదాపు 7 శాతం. జర్మనీలో దాదాపు 2,500 మసీదులు ఉన్నాయి. వీటిలో 900 మసీదుల నిర్వహణ డీఐటీఐబీ అనే సంస్థ చూసుకుంటుంది.

నియంతృత్వ పాలనకు స్వస్తి

ఉభయసభల్లో గవర్నర్ తమిళసై ప్రసంగం

విశాలాంధ్ర-హైదరాబాద్: నియంతృత్వ పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిందని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని ఆ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ అన్నారు. ఇక నుంచి తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతుందని ఆమె భరోసా ఇచ్చారు. గవర్నరు తమిళసై శుక్రవారం ఉభయసభలనుద్దేశించి ప్రసంగించారు. ఆమెకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్వాగతం పలికారు. సుఖేందర్ రెడ్డి, ప్రసాద్ కుమార్ గవర్నర్‌ను స్పీకర్ వేదిక వద్దకు సాదరంగా తీసుకువెళ్లారు. జాతీయ గీతాలాపన అనంతరం ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన వారికి సభావేదికగా నివాళులర్పించారు. 'మూడు కోట్ల మేటి ప్రజల గొంతొక్కటి కోరికొక్కటి తెలంగాణ వెలసి నిలిచి ఫలించాలె భారతాన' అని పేర్కొంటూ గవర్నర్ ప్రసంగం ప్రారంభించారు. కొత్త ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరాలని గవర్నరు కోరారు. ప్రజాసేవలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. అణిచివేత, అప్రజాస్వామిక పోకడలను తెలంగాణ ప్రజలు సహించరని, ఈ విషయంలో కొత్త ప్రభుత్వం ప్రజాప్రభుత్వంగా తమ పాలన సాగించాలన్నారు. ప్రజా ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రజావాణి చేపట్టామని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కృషి చేస్తామన్నారు. తమ జీవితాల్లో మార్పు కావాలని ప్రజలు కోరుకున్నారని చెప్పారు. రైతులు, యువత, మహిళలకు ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, దేశానికే తెలంగాణ పాలన ఆదర్శం కావాలన్నారు. ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని, ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలను విప్‌లుగా నియమించి...ఇది ప్రజా ప్రభుత్వంగా మారిందన్నారు. తమది ప్రజల పాలన అని, ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు అవకాశం కల్పించామని, ఇది సామాన్యుడి ప్రభుత్వమని గర్వంగా చెప్పుకునే పరిస్థితి ఉందన్నారు. 4 కోట్ల ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన రాష్ట్రంలో అమరవీరుల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని పాలన సాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం కోసమే ఆరు గ్యారెంటీలు ప్రకటించామని, హామీలకు చట్టబద్ధత కల్పించే దస్త్రంపై తొలి సంతకం చేసినట్లు వివరించారు. తొలి అడుగులోనే సంక్షేమానికి తమ ప్రభుత్వం నాంది పలికిందని, ప్రజలకు ఇచ్చిన ప్రతిమాటకు కట్టుబడి ఉందని గవర్నర్ స్పష్టం చేశారు. తెలంగాణలో మెగా డీఎస్సీ ద్వారా 6 నెలల్లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని ఉపాధి కల్పన జోన్‌గా మారుస్తామన్నారు. ఇళ్లు నిర్మించుకునే పేదలకు రూ.5లక్షల ఆర్థికసాయం చేస్తామని, ఇళ్ల నిర్మాణం కోసం ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ఆమె వెల్లడించారు. 25 లక్షల ఎకరాల భూమిపై పేదలకు పూర్తిస్థాయి హక్కులు కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వం కార్పొరేషన్ల పేరుతో విచ్చలవిడిగా అప్పులు చేసిందని ఆరోపించారు. అప్పులపై శాఖలవారీగా శ్వేతపత్రాలు విడుదల చేస్తామని, అప్పులపై ప్రజలకు వాస్తవాలు చెబుతామని గవర్నర్ పేర్కొన్నారు. రూ.2 లక్షల పంట రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ ఉంటుందని ప్రకటించారు. ప్రతి పంటకు మద్దతు ధర ఇస్తామని, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇచ్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి

(మూడోపేజీ తరువాయి)

గాయపడ్డారు. వీరిని 108 అత్యవసర వాహనంలో భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనాస్థలిని ఉండి ఏఎస్సై సూర్యనారాయణ, ఎంపీడీవో కొండలరావు, ఇతర అధికారులు పరిశీలించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరుకు చెందిన షేక్ సాబ్జీ 1966లో జన్మించారు. షేక్ కబీర్షా, షేక్ సైదాబాబి తల్లిదండ్రులు. సాబ్జీకి భార్య, కుమారుడు, కుమార్తె కలరు. భార్య పెదపాడు మండలం వసంతవాడ హై స్కూల్లో టీచర్ గా పని చేస్తున్నారు. కుమారుడు హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా ఉద్యోగం చేస్తున్నారు. కుమార్తె అమెరికాలో నివసిస్తున్నారు. షేక్ సాబ్జీ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలందించారు. ఏలూరు మండలం మాదేపల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తూ.. ఐదేళ్ల సర్వీసు మిగిలి ఉండగానే రాజీనామా చేసి స్వచ్ఛంద పదవీ విరమణ పొందారు. 2019 ఫిబ్రవరిలో సీపీఎస్ రద్దు కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఏలూరు నుంచి విజయవాడ వరకు నిర్వహించిన పాదయాత్రకు నాయకత్వం వహించారు. ఆయన తండ్రి, తాత, ముత్తాత కూడా ఉపాధ్యాయ వృత్తిలోనే కొనసాగారు.

సీఎం దిగ్భ్రాంతి

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి పట్ల సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. శుక్రవారం మంత్రివర్గ సమావేశం జరుగుతున్న సమయంలో షేక్ షాబ్జీ మరణ వార్త తెలుసుకున్న సీఎం విచారం వ్యక్తంచేశారు. ఈ మేరకు కేబినెట్ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

కత్తి నరసింహారెడ్డి విచారం

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి పట్ల మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఉపాధ్యాయ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ, శాసన మండలిలో ఉద్యోగ, కార్మికుల పక్షాన గట్టిగా వాణిని విన్పించారన్నారు. ఆయన మరణం ఉపాధ్యాయ వర్గాలకు తీరని లోటని తెలిపారు. షేక్ సాబ్జీ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

సీపీఎం నేత శ్రీనివాసరావు సంతాపం

ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ దుర్మరణం పట్ల సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. ఆయన మరణం ఉపాధ్యాయ, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని నష్టమన్నారు. ఆకివీడులో అంగన్‌వాడీ సమ్మెకు మద్దతు తెలిపి, తిరిగి భీమవరంలో అదే కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగిందన్నారు. పీడీఎఫ్ తరపున శాసన మండలిలో ఉపాధ్యాయ, ఉద్యోగుల వాణిని విన్పించడంలో ఆయన దిట్ట అని కొనియాడారు.

చివరి ఘడియల్లోనూ ప్రజాసేవలోనే గడిపారు: చంద్రబాబు

పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతిపట్ల టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. అంగన్‌వాడీ పోరాటానికి మద్దతు తెలిపి.. అంతలోనే అనంత లోకాలకు వెళ్లిపోవడం విచారకరమని పేర్కొన్నారు. తన చివరి ఘడియల్లోనూ ప్రజాసేవలోనే గడిపిన షేక్ సాబ్జీ మృతికి తీవ్ర సంతాపం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

దేగా ప్రభాకర్ సంతాపం

సాబ్జీ అకాల మరణం ఉపాధ్యాయ ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ పేర్కొన్నారు. ఆయన మృతికి తీవ్ర సంతాపాన్ని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

జగన్‌కు ఓటమి భయం

(మూడోపేజీ తరువాయి)

రూపాయల కుంభకోణం జరిగిందని, దీనిపై వచ్చే ప్రభుత్వం విచారణ జరిపిస్తుందన్నారు. మూడు రాజధానులని చెబుతున్న జగన్ కర్నూలులో హైకోర్టు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. దేశంలో ఉప ఎన్నికల ఫలితాలకు కాంగ్రెస్ పార్టీ ఒంటెద్దు పోకడే కారణమన్నారు. ఈ నెల 16,17 తేదీల్లో సీపీఐ జాతీయ కార్యవర్గ సమావేశం భువనేశ్వర్‌లో జరగనుందని, ఆ సమావేశాల్లో వచ్చే ఎన్నికల్లో పార్టీ వ్యూహం, ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల ఫలితాలపై సమీక్ష చేస్తామని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తోందని, ఈనెల 19న 'ఇండియా' కూటమి సమావేశం జరగనుందని, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ వల్ల జరిగిన నష్టం, పొరపాట్లపై చర్చిస్తామని చెప్పారు.

విశాఖ రైల్వే జోన్ ప్రారంభం ఎప్పుడు? : జేవీ సత్యనారాయణ మూర్తి

విశాఖలో రైల్వే జోన్‌ను ఎప్పుడు ప్రారంభిస్తారో కేంద్రం స్పష్టం చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. రైల్వే జోన్ కార్యాలయ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం భూములు ఇవ్వలేదని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవి పార్లమెంటులో చేసిన ప్రకటనపై రాష్ట్ర ప్రభుత్వం, ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు ఇవ్వకపోవడాన్ని పక్కనపెట్టి ఉన్న వసతులతో జోన్ కార్యాలయాన్ని ప్రారంభించాలన్నారు. దక్షిణ మధ్య రైల్వేకు చెందిన తిరుపతి, గుంతకల్, విజయవాడలో ఉన్న కార్యాలయాలను హైదరాబాద్ తరలించడంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే అందుబాటులో ఉన్న వసతులతో రైల్వే జోన్‌ను ప్రారంభించవచ్చని చెప్పారు.

విశాఖలో రైల్వేకు చాలా భూములు ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. తుపాను వల్ల విశాఖ కంటే అనకాపల్లి జిల్లాలో ఎక్కువ నష్టం సంభవించిందని, కౌలు రైతులు పెద్ద సంఖ్యలో నష్టపోయారని అన్నారు. తుపాను వల్ల నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విశాఖ, అనకాపల్లి జిల్లాల పార్టీ కార్యదర్శులు ఎం.పైడిరాజు, బి.వెంకటరమణ, విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.ఎస్.జె.అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

ముందే ఎన్నికలు

(మూడోపేజీ తరువాయి)

పరిధిలోకి తెస్తూ కేబినెట్ నిర్ణయం

- ఈనెల 18న నూతన ఫీచర్లతో కొత్త ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, డిసెంబర్ 19న క్షేత్రస్థాయిలో ప్రారంభం
- కడప ప్రభుత్వ వైద్యకళాశాలలో 300 పడకలతో సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లో అత్యాధునిక వైద్యాన్ని అందించేందుకు 293 పోస్టుల భర్తీ
- గుంటూరు సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో 18 హెడ్ నర్స్, నర్సింగ్ సూపరింటెండెంట్ పోస్టుల భర్తీ
- జనవరి 29 నుంచి ఫిబ్రవరి 10 వరకూ వైఎస్సార్ చేయూత కార్యక్రమాలు
- రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేసిన 26 రెవెన్యూ డివిజనల్ కేంద్రాల్లో 26 డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పోస్టుల భర్తీ
- జలజీవన్ మిషన్ కింద గ్రామ జలసంఘం కమిటీల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం.
- డిసెంబర్ 26న ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభం. ఆడుదాం ఆంధ్ర బ్రాండ్ అంబాసిడర్లుగా అంబటి రాయుడు, కరణం మల్లేశ్వరి, కోన శ్రీకర్ భరత్, రావి కల్పన, పీవీ సింధు, కిడాంబి శ్రీకాంత్, వి.జ్యోతి సురేఖ, సాత్విక్, సాకేత్ మైనేని, చేతన్ ఆనంద్, కోనేరు హంపి, ఇ.రజని.
- సాధారణ ఎన్నికల విధుల నిర్వహణకు అవసరమైన అదనపు సిబ్బందిని 982 మందిని తాత్కాలిక పద్ధతిలో నియామకానికి గ్రీన్ సిగ్నల్.
- అన్నమయ్య జిల్లా చిట్వేలు, కోడూరు, సంబేపల్లె మండలాల్లో జిల్లా హరిజన డెవలప్‌మెంట్ కార్పొరేషన్ భూములను ఎస్సీ, ఎస్టీలకు పంపిణీ
- మొత్తం 1269 ఎకరాలను, 796 మంది లబ్ధిదారులకు డీకేటీ పట్టాలు పంపిణీ.
- స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్‌లకు శాశ్వత భవనాలు.
- ప్రముఖ జానపద కళాకారుడు స్వర్గీయ వంగపండు ప్రసాదరావు సతీమణి విజయలక్ష్మికి విశాఖలో గజం రూ.10కే 1000 చదరపు గజాల ఇంటిస్థలం

కేంద్రానికి నివేదిక సమర్పిస్తాం

(మూడోపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి జగన్‌తో చర్చించింది. తుపాన్ బాధిత ప్రాంతాల్లో పర్యటించామని చెబుతూ అక్కడి పరిస్థితులను వివరించింది. ముందస్తుగా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం కావడం వల్ల ప్రాణ, ఆస్తినష్టాలు నివారించగలిగారని కేంద్ర బృందం స్పష్టం చేసింది. సచివాలయాల రూపంలో గ్రామస్థాయిలో బలమైన వ్యవస్థ ఉందని ప్రశంసించింది.

విపత్తు సమయంలో క్షేత్రస్థాయిలో అనుసరిస్తున్న మార్గాలు బావున్నాయని అభిప్రాయపడింది. ఈ-క్రాపింగ్ లాంటి విధానం దేశంలో ఎక్కడా లేదని, ఇవి ఇతర రాష్ట్రాలూ అనుసరించదగ్గవని, ఆయా ప్రభుత్వాలకు ఈ విషయం తెలియజేస్తామని పేర్కొంది.

తుపాన్ కారణంగా జరిగిన పంట నష్టం, మౌలిక సదుపాయాలకు కలిగిన నష్టాలపై సమగ్ర నివేదిక కేంద్రానికి సమర్పిస్తామని చెప్పింది. అనంతపురం జిల్లా నుంచి పర్యటన ప్రారంభమై మొత్తం ఏడు జిల్లాల్లో తిరిగామని చెప్పింది. మూడు బృందాలుగా జిల్లాల్లో పర్యటించి వర్షాభావ పరిస్థితులను పరిశీలించామని వివరించింది. అనంతపురం, కర్నూలు, నంద్యాల, సత్యసాయి, చిత్తూరు, అన్నమయ్య, ఎన్టీఆర్ జిల్లాల్లో పర్యటించామని కమిటీ సభ్యులు తెలిపారు. వర్షాభావం కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించామనీ, స్థానిక రైతులతో మాట్లాడి వారి కష్టసుఖాలు తెలుసుకున్నామని, వ్యవసాయం, ఉద్యానవన పంటలు, పశువులు, తాగునీరు తదితర అంశాలపై చర్చించామని తెలిపారు. జలవనరుల పరిస్థితి, రిజర్వాయర్లలో నీటిమట్టాల పరిస్థితిని చూశామని, ఉపాధిహామీ పథకం పనితీరును పరిశీలించామని వివరించారు. ఆర్బీకేలు, ఉచిత పంటల బీమా, డీబీటీ పథకాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, కంటిజెన్సీ కింద విత్తనాల పంపిణీ, అమూల్ పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా పాల సేకరణ కేంద్రాల ఏర్పాటు, గ్రామ సచివాలయాల వ్యవస్థలను తాము స్వయంగా చూశామని, ఈ కార్యక్రమాలు చాలా బాగున్నాయని వెల్లడించారు. కౌలు రైతులకు ఎక్కడా లేని విధంగా రైతు భరోసా అందించడం అభినందనీయని తెలిపారు. వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని కేంద్రం బృందం అధికారులు సూచించారు. పెసలు, మినుములు, మిల్లెట్స్ లాంటి ఇతర పంటలవైపు మళ్లేలా చూడాలని, ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఉపాధి హామీ పథకం కింద విస్తారంగా కల్పిస్తున్న పనిదినాలపైనా కేంద్ర బృందానికి రాష్ట్ర అధికారులు వివరిస్తూ పెండింగు బిల్లులు వెంటనే వచ్చేలా చూడాలని కోరారు. తుపాను కారణంగా రంగు మారిన, తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఈ విషయంలో కొన్ని సడలింపులు కావాలంటూ ఇప్పటికే కేంద్రాన్ని అభ్యర్థించామని, వీలైనంత త్వరగా అవి వచ్చేలా చూడాలని కేంద్ర బృందాన్ని కోరారు. తుపాన్ బాధిత ప్రాంతాల్లో తీసుకున్న చర్యలను బృందానికి సీఎం జగన్ వివరించారు. ప్రభావిత ప్రాంతాల ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడంతోపాటు తక్షణ సహాయాలు అందించామన్నారు. ఈ తుపాన్ తీరం వెంబడి కదిలి కోస్తా ప్రాంతంలో విస్తృతంగా వర్షాలకు కారణమైందన్నారు. దీనివల్ల పంటలు దెబ్బతిన్నాయని సీఎం వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం తుపాను బాధిత ప్రాంతాల్లో తిరుగుతూ నష్టాన్ని అంచనా వేస్తోందన్నారు. తమ రాష్ట్రంలో ఈ- క్రాపింగ్ లాంటి సమర్థవంతమైన వ్యవస్థ ఉందని, నష్టపోయిన రైతుల జాబితాను గ్రామ సచివాలయాల్లో సోషల్ ఆడిట్ కోసం పెడతామని చెప్పారు. ఎవరైనా నష్టపోయిన రైతు పేరు లేకుంటే వెంటనే దాన్ని సరిదిద్దేలా అత్యంత పారదర్శకత వ్యవస్థను అమలు చేస్తున్నామన్నారు. రైతులను తుదివరకూ ఆదుకునేలా వ్యవస్థలు తమకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. దీనివల్ల రైతులకు అందించే సహాయం, పరిహారం అత్యంత పారదర్శకంగా చేరుతుందని, క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి స్వయంగా చూసినందున ఆ మేరకు రాష్ట్రానికి ఉదారంగా సహాయం చేసేలా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేయాలని సీఎం కోరారు.

వైసీపీ నావకు చిల్లు

(మూడోపేజీ తరువాయి)

వద్ద మెడలు దించారని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పోలవరం పనులు 72 శాతం పూర్తయ్యాయని, అదే అధికారంలో ఉంటే 2020 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసే వాళ్లమన్నారు. పోలవరం పూర్తయితే ప్రతి ఎకరాకు నీళ్లు అందుతాయని, కానీ పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొందన్నారు. అమరావతిని విధ్వంసం చేసి రాజధాని లేని రాష్ట్రంగా మార్చారని, ఒక్క పరిశ్రమ తీసుకురాలేకపోగా, ఉన్న పరిశ్రమలను సాగనంపారని మండిపడ్డారు. పాలన చేతగాని, నియంత మనస్తత్వం కల్గిన ఇటువంటి వ్యక్తికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

బీజేపీ ఎమ్మెల్యేకి 25 ఏళ్ల జైలు

(మూడోపేజీ తరువాయి)

అంతకంటే ఎక్కువ కాలం శిక్ష పడిన ప్రజాప్రతినిధిని అనర్హుడిగా ప్రకటిస్తారు. వివరాల్లోకి వెళితే.. సోన్‌భద్ర జిల్లా దుద్ది అసెంబ్లీ నియోజవర్గ ఎమ్మెల్యే రామ్‌దులర్ గోండ్‌పై 2014 నవంబరు 4వ తేదీన పోక్సో కేసు నమోదైంది. గోండ్ భార్య గ్రామ సర్పంచిగా ఉండగా... ఆయన ఓ మైనర్ బాలికపై అత్యాచారం చేసినట్లు బాధితురాలి సోదరుడు మయోర్‌పూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన దుద్ది నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో కేసును ప్రజాప్రతినిధుల న్యాయస్థానానికి బదిలీ చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ అహసన్ ఉల్లా ఖాన్ మంగళవారం తీర్పును రిజర్వు చేసి, శుక్రవారం వెల్లడించారు. ఈ కేసులో గోండ్‌ను దోషిగా తేల్చిన న్యాయస్థానం... ఆయనకు 25 ఏళ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.10 లక్షలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. తీర్పు వెలువరించడానికి ముందు శిక్ష తగ్గించాలని కోరుతూ.. గోండ్ తరపు న్యాయవాది చేసిన విజ్ఞప్తిని కోర్టు కొట్టివేసింది. బాధితురాలి కుటుంబ బాధ్యతలను చూసుకుంటానని గోండ్ ఇచ్చిన హామీని సైతం కోర్టు పరిగణనలోకి తీసుకోలేదు.

పట్టు వీడని విపక్షాలు

(మూడోపేజీ తరువాయి)

వేశారు. తిరిగి మధ్యాహ్నం సమావేశమైనా పరిస్థితిలో మార్పు రాకపోవడంతో మళ్లీ వాయిదా వేశారు. రాజ్యసభలోనూ ప్రతిపక్ష ఎంపీలు ఇదే అంశంపై చర్చకు డిమాండ్ చేయడంతో చైర్మన్ జగదీప్ ధన్కర్ సభను మధ్యాహ్నం రెండు గంటల వరకు, తర్వాత సోమవారానికి వాయిదా వేశారు. ఉభయసభల ప్రారంభానికి ముందు ఇండియా కూటమి ఎంపీలు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో భేటీ అయ్యారు. పార్లమెంటులో భద్రతకు సంబంధించిన అంశంపై ఆందోళనలు జరగడంతో సభా కార్యకలాపాలు మూడు రోజులుగా జరగడం లేదు. భద్రతా వైఫల్యంపై అమిత్‌షా ప్రకటన, తర్వాత దానిపై చర్చ చేపట్టాలని డిమాండ్ చేయడంతోనే నిన్న 13 మంది లోక్‌సభ సభ్యులు, ఒక రాజ్యసభ సభ్యుడిని సస్పెండ్ చేశారు. ఓ వైపు పార్లమెంటు జరుగుతుండగా అత్యంత కీలకమైన అంశంపై ఇక్కడ ప్రకటన చేయకుండా భద్రతా వైఫల్యంపై అమిత్‌షా మీడియా సమావేశంలో చెప్పడం ఏమిటని విపక్ష సభ్యులు సూటిగా ప్రశ్నించారు. అమిత్‌షా తీరును తీవ్రంగా తప్పుబట్టారు.

లోక్‌సభ ఉదయం సమావేశం కాగానే కేవలం ఒక్క నిమిషం వ్యవధిలోనే స్పీకర్ స్థానంలో గల రాజేంద్ర అగర్వాల్ సభను మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు. ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు పట్టుకొని వెల్‌లోకి దూసుకెళ్లారు. మోదీ సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తిరిగి సమావేశం కాగానే స్పీకర్ స్థానంలో గల కిరీట్ సోలంకి సభను మరుసటి రోజుకు వాయిదా వేశారు. సభకు హాజరు కాని హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని, నిందితులకు విజిటర్స్ పాస్ ఇచ్చిన బీజేపీ ఎంపీ ప్రతాప్‌సింహాపై చర్య తీసుకోవాలని ప్రతిపక్షం డిమాండ్ చేసింది. నిరసనల కారణంగా రోజువారీ పేపర్లు, స్థాయీసంఘం నివేదికలు గురు, శుక్రవారాలు సభ ముందుకు రాలేదు. క్రిమినల్ చట్టాల మార్పునకు సంబంధించిన మూడు బిల్లులు ఈ రెండు రోజుల్లో సభలో చర్చించాల్సి ఉంది.

రాజ్యసభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాల నిరసనలతో నిమిషాల వ్యవధిలోనే చైర్మన్ ధన్కర్ సభను మధ్యాహ్నం 2 గంటలకు...తిరిగి సమావేశమైనా పరిస్థితిలో మార్పు రాకపోవడంతో మరుసటి రోజుకు వాయిదా వేశారు. అన్ని కార్యకలాపాలు రద్దు చేసి...భద్రతా వైఫల్యంపై చర్చించాలన్న విపక్ష ఎంపీల డిమాండ్‌ను ధన్కర్ తోసిపుచ్చారు. తనకు వచ్చిన నోటీసులను పక్కన పెట్టి జీరో అవర్ చేపడుతున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రతిపక్ష పార్టీల సభ్యులంతా నిరసనకు దిగారు. ఆ సమయంలో ఆప్ ఎంపీ రాఘవ చద్దా వ్యవహరించిన తీరుపై ధన్కర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. చద్దా పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తేందుకు చేతులతో సంజ్ఞలు చేశారు. దీనికి చైర్మన్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ...'చద్దా...పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తడానికి అలా చేతులతో సైగలు చేయాల్సిన అవసరం లేదు. మీరేదైనా అడగాలనుకుంటే నోటితో అడగండి. మీరు ఇంకా చాలా నేర్చుకోవాలి. వెళ్లి మీ సీట్లో కూర్చొండి. ఇప్పటికే ఓసారి ఈ సభ మిమ్మల్ని శిక్షించింది' అని ధన్కర్ హితవు పలికారు. కాగా, ఉభయసభలు సోమవారం తిరిగి ప్రారంభమవుతాయి. వాయిదాకు ముందు...ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, సభా నాయకుడు పీయూశ్ గోయల్, అన్ని పార్టీల పార్లమెంటరీ పక్ష నేతలను చైర్మన్ తన చాంబర్‌లోకి ఆహ్వానించారు.

ఖర్గే మాట్లాడుతూ దేశ హోంమంత్రి టీవీలకు ఇంటర్వ్యూ ఇస్తున్నారని, కానీ పార్లమెంటు వేదికగా ప్రకటన చేయడానికి మాత్రం ముందుకు రావడం లేదని విమర్శించారు. పార్లమెంటులో అమిత్ షా ప్రకటన చేయాలని, తర్వాత ఉభయసభల్లో దీనిపై చర్చ జరగాలని ఇండియా కూటమి పార్టీలన్నీ డిమాండ్ చేస్తున్నాయని చెప్పారు. జాతీయ భద్రతకు సంబంధించిన ఇంత కీలకమైన అంశాన్ని లేవనెత్తడం తమ కర్తవ్యమని ఖర్గే స్పష్టంచేశారు. పార్లమెంటుకు, ఎంపీల భద్రత విషయంలో ఇంత ఘోర వైఫల్యం జరిగితే ప్రతిపక్ష ఎంపీలను అన్యాయంగా సస్పెండ్ చేసి...ఏమి న్యాయం చేద్దామనుకుంటున్నారని నిలదీశారు.

గాంధీ విగ్రహం వద్ద నిరసన

విపక్ష ఎంపీల సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా పార్లమెంటు కాంప్లెక్స్‌లోని గాంధీ విగ్రహం వద్ద ఇండియా కూటమి నాయకులు నిరసనకు దిగారు. తృణమూల్ ఎంపీ ఒబ్రెయిన్ టీ షర్ట్ ధరించి నిరసనలో పాల్గొన్నారు. తాను మౌనదీక్ష చేస్తున్నట్లు చెప్పారు. నిరసనలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ పాల్గొన్నారు. నిజాలు మాట్లాడినందుకు తమను సస్పెండ్ చేశారని, అసలైన నిందితుడు బీజేపీ ఎంపీ స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆ 14 మంది ఎంపీలు విమర్శించారు. తమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నిందితులకు విజిటర్స్ పాసులు ఇచ్చిన బీజేపీ ఎంపీ ప్రతాప్‌సింహను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. 'సస్పెన్షన్లు, బహిష్కరణలు ఈ ప్రభుత్వంలో కొత్తేమీ కాదు. గతవారం మహువా మొయిత్రాను బహిష్కరించారు. ఈ వారం నిందితులకు పాసులు ఇచ్చిన బీజేపీ ఎంపీ స్వేచ్ఛగా తిరుగుతుంటే...భారత ప్రజల వాణి వినిపించిన నన్ను, నా సహచరులను సస్పెండ్ చేశారు. భద్రతా వైఫల్యంపై హోంమంత్రి, ప్రధాని పార్లమెంటులో మాట్లాడాలని అడగటం నిజమైన డిమాండ్' అని సస్పెన్షన్‌కు గురైన ఎంపీ హిబీ ఎడెన్ అన్నారు.

జగనన్న భూరక్ష ఓ బోగస్

నారాయణ విమర్శ

విశాలాంధ్ర-తిరుపతి: జగనన్న భూరక్ష పథకం ఓ బోగస్ అని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి కె.నారాయణ విమర్శించారు. చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గం పరిధిలో తన స్వగ్రామం ఐనంబాకంలో తన భూమికి జగన్ ప్రభుత్వం ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకం... సర్వే సిబ్బంది నాటిన రాళ్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడారు. ఆయన మాటల్లోనే... 'జగనన్న భూరక్ష పథకం కింద పట్టాదారు పాసుపుస్తకాలు ముద్రించి... ముఖ్యమంత్రి బొమ్మ వేసి ఇదే మీ పాసు పుస్తకం అని రైతులకు ఇస్తున్నారు. ఈ పాసుపుస్తకం నేల చూసుకోవడానికి పనికి రాదు. అధికారులు ఇచ్చిన నియమాల మేరకే... బ్యాంకు రుణం తీసుకునే సందర్భంలో కానీ...భూమి రిజిస్ట్రేషన్ చేసే సందర్భంలో కానీ... ఈ భూమి యజమాని హక్కుపత్రం, పట్టాదారు పాసుపుస్తకం అధికారికి చూపించనవసరం లేదట. అంటే ఇది బోగస్ పత్రం. ఇది నాలుక గీసుకుకోవడానికి కూడా పనికి రాదు. జగన్ బొమ్మ ముద్రించి కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలు ఎంతో విలువైనవి. వీటిలో అన్ని రకాల హక్కులు ఉన్నాయి. వాటిని బ్యాంకుల్లో పెట్టి రుణాలు పొందవచ్చు. జగన్ ఇచ్చిన పాసు పుస్తకంలో బొమ్మ కనిపిస్తుందేగానీ దేనికీ పనికి రాదు. ఈ పుస్తకంతో బ్యాంకులో రుణాలు ఇవ్వరు. హక్కు పత్రం రాదు. హక్కు రాదు. ఊరికే విగ్రహంలా పెట్టుకోవచ్చు. దీంతో పాటు రీ సర్వే చేశారు. ఈ సర్వేతో క్షేత్రస్థాయిలో ఎన్నో సమస్యలు వస్తున్నాయి. రైతులకు ఉమ్మడి హక్కు పత్రాలు ఇవ్వడం వలన చాలా రకాల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇలా చేయడం వలన రైతుల మధ్య వివాదాలు వస్తున్నాయి. అనేక తప్పుల తడకతో భూరక్ష పథకం కింద పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నారు. తెలంగాణలో మునుపటి ముఖ్యమంత్రి ఇలాగే చేశారు. అందులో వినియోగదారుల హక్కులు కనబడలేదు. అనుభవదారుల హక్కు కనబడలేదు. ఈ కారణంగా అనుభవించే వారి భూమి భూస్వాముల పాలైంది. తెలంగాణలో కేసీఆర్‌ను అదే దెబ్బ తీసింది. ఇలానే ఏపీలో జగన్‌ను కూడా భూరక్ష పథకం దెబ్బ తీయబోతోంది. ఈ రీ సర్వే వలన రైతుకు ఎలాంటి ఉపయోగం లేదు. బండలు కనిపిస్తాయి. పుస్తకం కనిపిస్తుంది. ఈ పుస్తకం, ఈ రాయి ఓ శిల ఫలకంలా ఉంటాయి. స్మశాన వాటికలా ఉంటుంది తప్ప ఏం ఉపయోగం లేదు. ఈ బండలే రాబోయే కాలంలో జగన్‌కు శిలాఫలకంలా మిగిలిపోతుంది. ఈ పథకమే రాబోయే ఎన్నికల్లో జగన్‌ను ఓడించ బోతోంది' అని నారాయణ చెప్పారు.

రీసర్వేతో రైతుల మధ్య చిచ్చు

'రాష్ట్ర ప్రభుత్వం జగనన్న భూరక్ష పథకం కింద ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమం క్షేత్ర స్థాయిలో రైతుల మధ్య చిచ్చు పెడుతోంది. తరతరాలుగా తమ అనుభవంలో ఉన్న భూమి ఇతరుల ఆధీనంలోకి వెళుతోంది. దీనిని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. భూములు సర్వే చేయడానికి రోవర్ వినియోగించాలి. ఈ పరికరంతో సర్వే చేస్తే కచ్చితత్వం వస్తుంది. అయితే జగన్ సర్కారు రీ సర్వేకి ఆర్థో రెక్టిఫైడ్ ఇమేజ్ (ఆర్వో ఐ) పరికరం వినియోగిస్తోంది. సర్వేకి ఈ పరికరం వినియోగించడం వలన పొలం విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు వస్తున్నాయి. పొలం గట్లలో సరిహద్దుల సమస్యలు వస్తున్నాయి. ఇవి చిలికి చిలికి గాలివానగా మారి దాడులు చేసుకునే పరిస్థితి ఏర్పడుతోంది. ముఖ్యంగా రీ సర్వేకు రైతులు సహకరించడం లేదు. ప్రభుత్వ తీరుపై అసంతృప్తిగా ఉన్నారు. క్షేత్రస్థాయిలో రీ సర్వేకు సహకరించాల్సిన గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్వో) తమకు పట్టనట్లు ఉంటున్నారు. ఇక రీ సర్వే కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా డిప్యూటీ తహసీల్దారు, మండల సర్వేయరుతో ఓ బృందం ఏర్పాటు చేసింది. సచివాలయ సర్వేయర్లు క్షేత్రస్థాయిలో సర్వే చేసే సమయంలో ఏమైనా సమస్యలు వస్తే పరిష్కరించాల్సిన బాధ్యత ఈ మండల బృందంపై ఉంది. అయితే వీరు దిష్టి బొమ్మలా ఉంటున్నారు తప్ప... సమస్యల పరిష్కారానికి సహకరించడం లేదు. దీంతో సచివాలయ సర్వేయర్లు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ముఖ్యంగా రీ సర్వే చేసిన గ్రామాల్లో ఉమ్మడి భూమికి 1-బి రావడం లేదు. 1-బి లేకపోవడం వలన రైతులు బ్యాంకుల్లో పాసుపుస్తకాలు పెట్టి రుణాలు పొందలేక పోతున్నారు. ఇది చాలా ప్రధాన సమస్య. ఇది ప్రభుత్వానికి తెలిసినా సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం లేదు. రైతులకు భూ సర్వేపై అవగాహన లేకపోవడం ప్రధాన సమస్య. ఇక సచివాలయ సర్వేయర్లకు సర్వే చేయడానికి తగిన సమయం ఇవ్వకుండా ఒత్తిడి పెంచడం వలన కొలతల్లో కచ్చితత్వం లోపిస్తోందనే విమర్శ బలంగా ఉంది. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది' అని నారాయణ పేర్కొన్నారు.

పుస్తకానికున్న ప్రాధాన్యత ఎనలేనిది

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-విశాఖ: సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా.. పుస్తకానికి ప్రాధాన్యం ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ అన్నారు. విశాఖలో విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ... విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనకు వస్తున్న స్పందనను బట్టి పుస్తకాలకు ఆదరణ తగ్గలేదని అర్థమవుతోందని అన్నారు. అంతర్జాలం, సెల్‌ఫోన్.. ఎన్ని వచ్చినా అనేకమంది పుస్తకాలను చదువుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో విశాఖది ప్రత్యేక స్థానమని అన్నారు. విశాఖలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉందని, ఎంతోమంది మేధావులు, రచయితలు ఈ నగరంలో ఉన్నారని చెప్పారు. అన్ని వర్గాలు ప్రజలకు సంబంధించిన పుస్తకాలు పుస్తక ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఏటా పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్న విశాలాంధ్ర బుక్ హౌస్, విశాలాంధ్ర విజ్ఞాన సమితిని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అచ్యుతరావు, జీవీఎంసీ సీపీఐ ఫ్లోర్ లీడర్ ఏజే స్టాలిన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, సీఎస్ క్షేత్రపాల్, అరసం జిల్లా కార్యదర్శి అప్పలరాజు, మేనేజర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ డిమాండ్

విశాలాంధ్ర, విజయవాడ (గాంధీనగర్): రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి... నిరుద్యోగులను ముఖ్యమంత్రి జగన్ మోసం చేశారని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పరుచూరి రాజేంద్రబాబు,నక్కి లెనిన్ బాబు విమర్శించారు. శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆరేళ్ల నుంచి ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా రాలేదని, టీటీసీ,బీఎడ్ చేసిన నిరుద్యోగులు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం లేదన్నారు. ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ ఓట్ల కోసం కాకుండా ఉద్యోగాల భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రూప్ వన్ మెయిన్ పరీక్ష కోసం నూతన సిలబస్ లో కోచింగ్ తీసుకున్నారని, అయితే ఇప్పుడు ఏపీపీఎస్సీ పాత సిలబస్ లో పరీక్షలు నిర్వహిస్తామని గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని, నూతన సిలబస్ లోనే పరీక్షలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు వయోపరిమితి 42 సంవత్సరాల నుంచి 44 పెంచాలని డిమాండ్ చేశారు. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలపై చర్చించి భర్తీకి చర్యలు తీసుకోవాలని... లేనిపక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరుద్యోగులు చైతన్యవంతం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రామారావు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగ మధుయాదవ్, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు రాజేశ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాసర్‌జీ, ఐసా రాష్ట్ర నాయకులు మహేష్, తెలుగు యువత రాష్ట్ర నాయకులు రాజు తదితరులు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం సందర్భంగా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నప్పటికీ ఉద్యోగాలు భర్తీ చేయడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైం దన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేషగిరి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు భార్గవ్, లంక గోవిందరాజులు, ఏఐఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఉప్పుటూరి అరుణ్ కుమార్, నిరుద్యోగులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలతో ప్రభుత్వ చర్చలు విఫలం

ప్రభుత్వతీరును ఖండించిన ఏఐటీయూసీ

విశాలాంధ్ర-విజయవాడ: నాలుగు రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం అంగన్‌వాడీ సంఘాల నాయకులతో ప్రభుత్వం జరిపిన చర్చలు విఫమైనాయి. మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 8.30గంటల వరకు చర్చించినా ప్రభుత్వం పాత పాటే పాడుతూ వేతనం, గ్రాట్యూటీ పెంచటం కుదరదని చెప్పటాన్ని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు తీవ్రంగా ఖండించారు. ముందు సమ్మె విరమించండి, నాలుగు రోజుల తరువాత మాట్లాడుకుందామని ప్రభుత్వం కోరటం పెద్ద నాటకం అన్నారు. ప్రభుత్వం మూడు పద్ధతుల్లో సమస్యను పరిష్కరించే అవకాశం ఉందన్నారు. తెలంగాణ మాదిరిగానైనా వేతనాలు ఇవ్వాలి, పీఆర్సీ ప్రకటించిన సందర్భంలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు పెంచినట్లయినా ఇవ్వాలి, లేకుంటే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రూ.26వేలు వేతనం చెల్లించాలని సూచించారు. ఇవేవి కాకుండా మహిళల శ్రమను ప్రభుత్వం దోచుకుంటోందని విమర్శించారు.

చక్రధర్ బుక్‌లెట్ ఆవిష్కరణ

హైదరాబాద్: డాక్టరు గోవిందరాజు చక్రధర్ రాసిన కాఫీ టేబుల్ బుక్‌లెట్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ శుక్రవారం ఇక్కడ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. 'నేను 50 దాకా పుస్తకాలు రాశాను లేదా అనువాదాలు చేశాను. కానీ ఏదీ అవార్డులను దృష్టిలో పెట్టుకొని చేయలేదు... కొన్ని సంవత్సరాలుగా, నా ఆనందం కోసం కంటే, సమాజానికి ఉపయోగపడే పుస్తకాలు రాయాలనే తపన నన్ను వెంటాడింది. అదే చేశాను... ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ పభుత్వం నాకు 'వైఎస్సార్ జీవిత సాఫల్య పురస్కారం' ఇవ్వటం నాకు సంభ్రమానందాలు కలిగించింది. అక్కడ మిగతా పురస్కార గ్రహీతలు ఆయా రంగాలలో నిష్ణాతులు. వాళ్ల సరసన కూర్చునే అదృష్టం కలిగిందన్న ఈ ఆనందాన్ని శాశ్వతంగా కళ్లముందు ఉంచుకోవాలన్న స్వార్థంతో ఈ పదహారు పుటల కాఫీ-టేబుల్ బుక్‌లెట్‌ని ప్రచురించాను'... ఇవీ తన కొత్త ప్రయోగం గురించి డాక్టర్ గోవిందరాజు చక్రధర్ చెప్పిన నాలుగు మాటలు. తన ఈ ప్రయోగానికి సాంకేతికంగా సహాయపడిన శేషును ఆయన ప్రత్యేకంగా అభినందిచారు. చక్రధర్‌కి ప్రముఖ సంపాదకులు ఆర్వీ రామారావు, పాత్రికేయులు జి.వల్లీశ్వర్, ఎమెస్కో సంపాదకులు డాక్టర్ చంద్రశేఖరరెడ్డి, ఇతర పాత్రికేయ మిత్రులు అభినందనలు తెలిపారు.

హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖలో పని చేస్తున్న హమాలీ కార్మికులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి వారి ఈఎస్ఐ అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ ఓబులేసు, హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర పౌర సరఫరాల హమాలీ వర్కర్స్ యూనియన్ విస్తృత స్థాయి సమావేశం స్థానిక గొల్లపూడిలోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చల్లా చినాంజనేయులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఓబులేసు రాజకీయ రిపోర్టు ఇచ్చారు. దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికులకు తీవ్ర నష్టం గావిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానికి వంతపాడుతోందని విమర్శించారు. ముఖ్యంగా ప్రజల మధ్య మత చిచ్చు రగిలించి ప్రజలను విడదీసి పాలన సాగిస్తున్నారని, ప్రస్తుతం పార్లమెంటుకు భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. మరో ముఖ్యఅతిథి వెంకటసుబ్బయ్య కార్యకలాపాల నివేదిక ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ' రేషన్ బియ్యం గోడౌన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం లేకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. 2024 జనవరి ఒకటో తేదీ నుండి కొత్త కూలి రేట్లు ఇవ్వాల్సి ఉందని... గత రెండు అగ్రిమెంట్ల నుండి బోనస్ పెంచడం లేదని ఈసారైనా బోనస్ పెంచాలని డిమాండ్ చేశారు. మట్టి ఖర్చులకు ఇచ్చే మొత్తాన్ని కూడా పెంచాలని కోరారు. ప్రభుత్వం సొంత గోడౌన్లు నిర్మించాలని, వాటిలో మెడికల్ కిట్టుతో సహా అన్ని రకాల వస తులు ఉండేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు చల్లా చినాంజనేయులు మాట్లాడుతూ కార్మికుల సమస్యల్ని మంత్రి కారుమూడి నాగేశ్వరరావు పట్టించుకో వాలని, 30 సంవత్సరాల నుంచి కార్పొరేషన్‌ని నమ్ముకొని జీవిస్తున్న హమాలీలకు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. టి. వీరబాబు మాట్లాడుతూ హమాలీలకు నెలనెలా బిల్లు పదో తేదీ లోపు ఇవ్వాలని అలాట్మెంట్ కూడా ప్రతి నెల 15వ తేదీ నాటికి ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో మన్మధరావు, చిక్కాల గోవిందు, శ్రీమన్నారాయణ, పెంచలయ్య ,తాతయ్య బాల గురవయ్య యాకోబ్, ఉమామహేశ్వరరావు, నరసింహులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాజస్థాన్ సీఎంగా భజన్‌లాల్ ప్రమాణం

హాజరైన ప్రధాని మోదీ

జైపూర్: రాజస్థాన్ కొత్త ముఖ్యమంత్రిగా భజన్‌లాల్ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం ఇక్కడి ఆల్బర్ట్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ కల్‌రాజ్ మిశ్రా ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, సీనియర్ నేత వసుంధర రాజే తదితరులు హాజరయ్యారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిన సంగతి విదితమే. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన భజన్‌లాల్ శర్మ ఏకంగా సీఎంగా ఎంపికయ్యారు. ఇక దియా సింగ్ కుమారి, ప్రేమ్ చంద్ బైర్వాలు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సీఎం అశోక్ గెహ్లాత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. రాజస్థాన్ రాజకీయాల్లో విరోధులుగా భావించే గెహ్లాత్, కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌లు పక్కపక్కనే కూర్చున్నారు. సంజీవని కుంభకోణంలో షెకావత్ హస్తం ఉందంటూ గెహ్లాత్ అనేక సందర్భాల్లో ఆరోపించిన విషయం తెలిసిందే. దీంతో గెహ్లాత్‌పై ఢిల్లీ కోర్టులో షెకావత్ పరువు నష్టం దావా కూడా వేశారు. ఈ క్రమంలోనే కొత్త సీఎం ప్రమాణ స్వీకార సమయంలో వీరు మాట్లాడుకుంటూ కనిపించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత సీఎం ఎంపిక విషయంలో బీజేపీ అధిష్ఠానం జాప్యం వహించడం ద్వారా అనేక ఊహాగానాలకు తెరలేపింది. 12 రోజుల తర్వాత శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. బీజేపీలో వసుంధర రాజే, గజేంద్ర సింగ్ షెకావత్, అర్జున్ రామ్ మేఘ్వాల్ వంటి అనుభవజ్ఞులు సీఎం పదవి రేసులో ఉన్నారనే ప్రచారం పెద్ద ఎత్తున జరిగింది. అయితే భజన్‌లాల్ శర్మను సీఎంగా ఎన్నుకుని అన్ని ఊహాగానాలకు స్వస్తి పలికారు.

సర్పంచ్ నుంచి సీఎంగా....

బీజేపీ రాష్ట్ర విభాగం ప్రధాన కార్యదర్శి అయిన భజన్‌లాల్ శర్మ... జైపూర్‌లోని సంగనేర్ నియోజకవర్గం నుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. పార్టీలో తక్కువ ప్రొఫైల్ ఉంది ఆయనకి. ఆయనను ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా పరిగణిస్తారు. అయోధ్య రామ మందిర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఇందుకోసం 1992లో జైలుకు కూడా వెళ్లారు. ఆ క్షణమే ఆయన రాజకీయ జీవితానికి నాంది. 27 ఏళ్ల నుంచి రెండు సార్లు గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. గత 30 సంవత్సరాలుగా భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం), పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశారు. భరత్‌పూర్ జిల్లాలోని అత్తారి గ్రామం, నద్‌బాయి పట్టణంలోని పాఠశాలల్లో చదివారు. రాజస్థాన్‌లో నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 199 స్థానాలకు పోలింగ్ జరగగా, అందులో 115 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది.

పార్లమెంటు భద్రతా లోపం ఘటన

పోలీసు కస్టడీకి ప్రధాన సూత్రధారి

నలుగురిపై తీవ్రవాద అభియోగాలు

దర్యాప్తు ముమ్మరం

న్యూఢిల్లీ: పార్లమెంటు భద్రతా ఉల్లంఘన ఘటనలో ప్రధాన సూత్రధారి లలిత్ మోహన్ ఝాను ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు శుక్రవారం ఢిల్లీ పోలీసు ప్రత్యేక విభాగానికి ఏడు రోజుల కస్టడీకి పంపింది. ఢిల్లీ పోలీసులు 15 రోజుల కస్టడీని కోరారు. ఝా పోలీసులకు లొంగిపోయిన తర్వాత గురువారం అరెస్టు చేశారు. లలిత్ మరో వ్యక్తితో కలిసి కర్తవ్య పథ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న అతన్ని ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్‌కు అప్పగించారు. ప్రధాన భద్రతా ఉల్లంఘన కోసం నలుగురు వ్యక్తులపై కఠినమైన చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం (ఉపా) కింద తీవ్రవాద అభియోగాలు మోపారు. వారిలో ఇద్దరు సాగర్ శర్మ, మనోరంజన్‌లు లోక్‌సభ ఛాంబర్‌లోకి దూకి, పొగ డబ్బాలను కాల్చారు. మిగిలిన ఇద్దరు నీలం దేవి, అమోల్ షిండే పార్లమెంటు ఆవరణలో నిరసన తెలిపారు. ఝా అరెస్టుకు సంబంధించి పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, లలిత్ ఝా నుంచి ఎటువంటి మొబైల్ ఫోన్ లభించలేదు. అతను రాజస్థాన్‌లోని ఇతర నిందితుల మొత్తం నాలుగు ఫోన్‌లను ధ్వంసం చేసి ఉండవచ్చని భావిస్తున్నారు. లోక్‌సభలో భద్రతా ఉల్లంఘన ఘటన తర్వాత లలిత్ కుచమన్‌కు వెళ్లాడు. అక్కడ అతను తన స్నేహితుడు మహేశ్‌ను కలుసుకున్నాడు. మహేశ్ రాత్రికి లలిత్‌కు గదిని ఏర్పాటు చేశాడు. సాగర్ శర్మ (26), మనోరంజన్ డి (34), అమోల్ షిండే (25), నీలం దేవి (37) అనే నలుగురు వ్యక్తులపై పోలీసులు కఠినమైన 'ఉపా' కింద తీవ్రవాద అభియోగాలు నమోదు చేశారు. ఉగ్రవాద చర్య (సెక్షన్ 16), కుట్రకు శిక్ష (సెక్షన్ 18), నేరపూరిత కుట్ర (ఐపీసీ 120బి), అతిక్రమణ (452), అల్లర్లకు కారణమయ్యే ఉద్దేశంతో రెచ్చగొట్టడం (153), ప్రభుత్వ ఉద్యోగిని విధులు నిర్వర్తించడంలో అడ్డుకోవడం(186) ఒక ప్రభుత్వ ఉద్యోగిని తన విధిని నిర్వర్తించకుండా నిరోధించడానికి దాడి లేదా నేరపూరిత శక్తి (353) వంటి అభియోగాలు ఉన్నాయి. విశాల్ శర్మ అలియాస్ విక్కీ నిందితులు పార్లమెంటుకు చేరుకోవడానికి ముందు గురుగ్రామ్‌లో ఉన్న అతని ఇంట్లో ఇప్పటికీ నిర్బంధంలో ఉన్నారు. ఇదిలాఉండగా, ఏడు రోజుల కస్టడీకి పంపబడిన నలుగురు నిందితులను ప్రాథమిక విచారణ చేసిన తర్వాత 'ఇది పార్లమెంటుపై బాగా ప్రణాళికాబద్ధంగా చేసిన దాడి' అని పోలీసులు పేర్కొన్నారు. పోలీసుల విచారణను ఎదుర్కోవడానికి నిందితులు సిద్ధమయ్యారని, వారిని విచారణ చేసినప్పుడు ఏమి సమాధానం చెప్పాలో వారు ఇప్పటికే ఆలోచన చేసుకుని ఉన్నారు' అని పోలీసులు వెల్లడించారు. దాడి వెనుక ఉద్దేశాన్ని పరిశీలిస్తే, నిందితులు 'ఒకే భావజాలం' కలిగి ఉన్నారని, 'ప్రభుత్వానికి సందేశం ఇవ్వాలని', దేశం దృష్టిని ఆకర్షించే చర్యకు పాల్పడ్డారని పోలీసు వర్గాలు తెలిపారు. విచారణ సందర్భంగా వారు రైతుల నిరసన, మణిపూర్‌లో జాతి వివాదం, నిరుద్యోగం వంటి సమస్యలతో కలత చెందామని, అందుకే తాము ఈ చర్యకు పాల్పడ్డామని వారు వెల్లడించారు. సామాజిక మాధ్యమంలో ఒకరికొకరు సంప్రదించుకున్న తర్వాత ఆ ఆరుగురూ ఫేస్‌బుక్‌లోని భగత్ సింగ్ ఫ్యాన్ పేజీలో చేరారు. విచారణలో రెండు సంస్థల పేర్లు కూడా బయటపడ్డాయని, వాటి పాత్రలను పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. అయితే, ఇప్పటి వరకు ఉగ్రవాద గ్రూపులతో ఎలాంటి సంబంధం లేదని దర్యాప్తు బృందం గుర్తించింది.

ప్లాన్ 'బి' రచించి... ఆధారాలు తగలబెట్టి...

పార్లమెంటులో భద్రతా లోపం ఘటనతో సంబంధం ఉన్న రాజస్థాన్‌కు చెందిన మహేశ్, కైలాశ్ అనే మరో ఇద్దరు అనుమానితులను ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక విభాగం అరెస్టు చేసింది. లలిత్ ఝా తోపాటు ఈ ఇద్దరినీ వేర్వేరుగా విచారించిన పోలీసులకు ఓ ఆసక్తికర విషయం తెలిసింది. పార్లమెంటులో అలజడి సృష్టించేందుకు తాము పన్నిన అసలు 'ప్లాన్' విఫలమైతే, ప్రత్యామ్నాయ ప్రణాళికను కూడా సిద్ధం చేసుకున్నట్లు వెల్లడయింది. అంతేకాకుండా ఆధారాలను నాశనం చేసేందుకు నలుగురు నిందితుల మొబైల్ ఫోన్లను లలిత్ ఝా దహనం చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అయితే అసలు ప్లాన్ ప్రకారం... నీలం, అమోల్ పార్లమెంటుకు చేరుకొని నిరసన తెలియజేయాలి. ఒక వేళ ఇది సాధ్యం కాని పక్షంలో ప్లాన్-బి ప్రకారం మహేశ్, కైలాశ్‌లు మరో మార్గంలో అక్కడికి చేరుకొని మీడియా కెమెరాల ముందు రంగు పొగ గొట్టాలను తెరిచి ఆందోళన చేయాలని భావించారట. అయితే, గుర్‌గ్రామ్‌లో వీరంతా తలదాచుకున్న విక్కీ ఇంటికి చివరి నిమిషంలో మహేశ్, కైలాశ్ చేరుకోలేదు. దీంతో నీలమ్, అమోల్ షిండేలు ఆ ప్లాన్‌ను అమలు చేయాలని తేల్చిచెప్పేశారు.

రెక్కీ చేసింది అతడే...!

వీరంతా సామాజిక మాధ్యమంలో ఏర్పాటు చేసుకున్న 'జస్టిస్ ఫర్ ఆజాద్ భగత్‌సింగ్' గ్రూపునకు చెందిన వారు. కాగా, వీరి నుంచి పోలీసులు కీలక విషయాలు రాబడుతున్నారు. పార్లమెంటులో అలజడి సృష్టించే బృందంతో మహేశ్ కలిసి వెళ్లాల్సి ఉంది. కానీ, కొన్ని కారణాలతో అతడి కుటుంబీకులు అడ్డుకోవడంతో గుర్‌గ్రామ్ వెళ్లలేకపోయినట్లు తెలిసింది. దాంతో నీలమ్, అమోల్‌లు అక్కడ ఆందోళన చేపట్టారు. మరోవైపు, ఈ కుట్రకు ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న లలిత్ ఝాను విచారణ చేసిన సమయంలో ఈ ఘటనకు సంబంధించిన కీలక వివరాలు వెల్లడించినట్లు సమాచారం. ఈ దాడి జరిపేందుకు కొన్ని నెలల నుంచే ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించాడు. పార్లమెంటులోకి ప్రవేశించాలంటే ఎంట్రీ పాస్ తప్పనిసరి అని, దీనికోసం అనేక ప్రయత్నాలు చేశాడని తెలిసింది. వివిధ ప్రాంతాల్లో బూట్లను ప్రత్యేకంగా తయారు చేయించడం, క్యానిస్టర్ల కొనుగోలుపై పోలీసులు విచారిస్తున్నారు. ఈ క్రమంలో నిందితులను విడివిడిగా విచారించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. పార్లమెంటు బయట ఘటన జరుగుతున్న సమయంలో ఆ దృశ్యాలను లలిత్ ఝా మొబైల్‌లో చిత్రీకరించాడు. లోపలికి వెళ్లిన ఇద్దరితో పాటు బయట ఆందోళన చేసిన ఇద్దరి.. (మొత్తం నలుగురు నిందితుల) మొబైల్ ఫోన్లు లలిత్ వద్దే ఉన్నాయి. అనంతరం ఢిల్లీ నుంచి రాజస్థాన్ పారిపోయాడు. అక్కడి నాగౌర్‌కు చెందిన మహేశ్ సాయంతో వాటిని కాల్చివేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆధారాలను నాశనం చేసేందుకే ఇలా చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అనంతరం ఒక హోటల్‌లో ఉంటూ తాజా పరిణామాలను గమనించిన లలిత్ ఝా... గురువారం రాత్రి ఢిల్లీకి వచ్చి పోలీసులకు లొంగిపోయాడు.

'సీన్ రీక్రియేషన్'కు యోచన

లోక్‌సభలో దుండగులు అలజడి సృష్టించిన ఘటనను రీక్రియేట్ చేయాలని పోలీసులు యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.నిందితులను పార్లమెంట్‌కు తీసుకెళ్లి శని లేదా ఆది వారాల్లో ఈ 'సీన్ రీక్రియేషన్ చేయనున్నట్లు తెలుస్తోంది. తనిఖీలను తప్పించుకుని నిందితులు రంగు పొగ గొట్టాలతో పార్లమెంట్ లోపలికి ఎలా వెళ్లగలిగారు? లోక్‌సభ (%ాశీని ాఖుఎష్టు%)లో తమ ప్లాన్‌ను ఎలా అమలు చేశారు? వంటివి తెలుసుకునేందుకు ఈ రీక్రియేషన్ ఉపయోగపడుతుందని స్పెషల్ సెల్ విభాగ వర్గాలు పేర్కొన్నాయి. వాస్తవానికి ఘటన జరిగిన నాడే ఈ సీన్ రీక్రియేషన్ ప్రక్రియ చేపట్టాలని పోలీసులు భావించినా.. సభా కార్యకలాపాల వల్ల అది సాధ్యపడలేదు. దీంతో శని, ఆది వారాల్లో పార్లమెంట్ సమావేశాలు లేకపోవడంతో ఆ రోజుల్లో దీనిని చేపట్టాలని పోలీసులు భావిస్తున్నట్లు సమాచారం.

అంతేగాక, నిందితులను గురుగ్రామ్‌లోని వారి ఫ్లాట్‌కు తీసుకెళ్లనున్నారు. అక్కడే వారు ఈ ఘటనకు ప్లాన్ చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. మరోవైపు నిందితులు గత 15 రోజుల్లో ఎవరెవరికి ఫోన్ చేశారన్న జాబితాను కూడా పోలీసులు రూపొందించారు. వారందరికీ ఫోన్లు చేసి విచారించనున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు కుట్ర పన్నింది ఆరుగురేనా? లేకా వీరి వెనుక ఇంకెవరైనా పెద్ద వ్యక్తులున్నారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

Printed & published by Edupuganti Nageswara Rao on behalf of Visalaandhra Vignana Samithi, Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, Andhra Pradesh. Published at Visalaandhra Vignana Samithi, 33-22-2, Visalaandhra Road, Chuttugunta, Vijayawada - 520004, Andhra Pradesh. EDITOR : R.V. RAMARAO. RNI No. 1138/57, Postal: Regd. No.VJA: VJ/042/2021-23, Phones : Editorial :2430220, Manager : 2431301, Fax No. 0866 2431780, E-Mail : ap.visalaandhra@gmail.com.